

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 200 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 28 నవంబర్ 2025 | వెల : 4/-

# అసలు యుద్ధం 2028లో ఉంటుంది



- కేసీఆర్ మళ్లీ సీఎం అవ్వడం ఖాయం
- కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపు
- బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ
- వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారు
- కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారు

హైదరాబాద్

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా - మిగతా3లో




## ప్రపంచానికే ఆదర్శం మన యువత

- వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ
- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

# భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక

**స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ.. పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



- సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది
- స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ ఫ్యాక్టరీ కావడం విశేషం
- భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక
- “ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది
- సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది
- వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలి

హైదరాబాద్


తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధాని తన చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ ఇది. ఈ ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ముందుగా స్కైరూట్ బృందానికి అభినందనలను తెలిపారు. అంతరిక్ష రంగంలో ఇది ఒక గొప్ప మైలురాయి అని కొనియాడారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని వ్యాఖ్యానించారు. భారత అంతరిక్ష రంగంలో భవిష్యత్తులో మరిన్ని - మిగతా3లో

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు
- యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంపై విచారణ
- వినియోగదారుల కంటెంట్ నియంత్రణపై కేంద్రానికి ఆదేశాలు
- నిబంధనల రూపకల్పనకు నాలుగు వారాల గడువు

## సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం



- “త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం
- ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం
- ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీ.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## అంతర్గత భద్రతపై కేంద్రం దృష్టి



- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం..
- అభివృద్ధి అంటే ప్రతి రంగంలోనూ ముందండటం..
- ఇందుకోసం దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడంపై పోలీస్ ఉన్నతాధికారుల వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది కేంద్రం

# పోలీసులపై హైకోర్టు ఆగ్రహం



**54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు**

- సిగాచీ ఫార్మా పేలుడు ఘటనపై పోలీసుల దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం
- ఇంత పెద్ద ఘటనకు డీఎస్పీతో దర్యాప్తా అని ప్రశ్నించిన సీజే
- ఇప్పటివరకు నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- పూర్తి నివేదికతో హాజరు కావాలని దర్యాప్తు అధికారికి ఆదేశం
- తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

హైదరాబాద్

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై - మిగతా3లో




## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

- ‘ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే.
- సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుంది
- వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారు
- ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుంది

### ఇండస్ట్రీయల్ పాలసీలో కుంభకోణానికి

# ఆస్కారమే లేదు


**బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు.. పాలసీ మార్చేది లేదు**



- ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నా
- కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదు
- కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

ఇండస్ట్రీయల్ పాలసీపై కొంత మంది అసత్య ప్రచారం చేస్తున్నా రని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీ భవన్‌లో - మిగతా3లో



## అమెరికాలో కాల్పుల కలకలం

- ఆఫ్ఘన్ వలసదారులపై వేటు
- వైట్‌హౌస్ సమీపంలో ఇద్దరు సైనికులపై కాల్పులు
- నిందితుడు ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన రెహ్మానుల్లాగా గుర్తింపు
- ఆఫ్ఘన్ జాతీయుల వలస దరఖాస్తులను నిలిపివేస్తున్నట్లు ప్రకటన

# సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం

**బెంగళూరు:** కర్ణాటక సీఎం వివాదంపై ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. త్వరలోనే ఈ ప్రతిష్ఠంభనకు ముగింపు పలకబోతున్నట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. త్వరలోనే పార్టీ అగ్రనేతలతో కలిసి సమావేశం నిర్వహిస్తామని ఆ మీటింగ్‌లో ఈ వివాదానికి ముగింపు పలుకుతామని ఖర్గే పేర్కొన్నారు. కర్ణాటకలో ప్రస్తుతం రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి పదవి కాపాడడం కోసం సిద్దరామయ్య, ఎలాగైనా సీఎం పదవి చేపట్టాలని డీకే శివకూమార్ ఇద్దరు నేతలు భీష్మించుకు కూర్చొన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ ఇటీవల వ్యాఖ్యానించడంతో కేంద్రం ఆయనను సీఎం చేస్తానని హామి ఇచ్చిందని దానికోసమే అలా మాట్లాడారని అంతా అనుకున్నారు. ఈ వరుస ఘటనలతో ఆ రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. అయితే తాజాగా ఆ రాష్ట్ర వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఆయన మాట్లాడుతూ "త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం. ఈ



విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం. ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీ.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం" అని ఖర్గే తెలిపారు. ఇటీవల ఒక కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ మాటకున్న శక్తి ప్రపంచంలోనే అత్యంత గొప్పదని, వాగ్దానం నిలబెట్టుకోవడం అనేది అతిపెద్ద చర్య అని అన్నారు. దీంతో సీఎం పదవినుద్దేశించే తాను మాట్లాడారని చర్చ జరిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా 'అంతిమంగా నిర్ణయం తీసుకునేది హైకమాండ్ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలకడానికి, హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు

**పవర్ షేరింగ్ ఏంటంటే..**

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఆ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండనున్నట్లు అధిష్ఠానం నిర్ణయించిందని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 20 తారీఖుతో రెండున్నరేళ్ల కాలం ముగిసింది. దీంతో సీఎం మార్పు వ్యవహారం మళ్లీ తెరమీదకొచ్చింది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు.

దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు



ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# అంతర్గత భద్రతపై కేంద్రం దృష్టి

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం వికసిత భారత్.. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం.. అభివృద్ధి అంటే ప్రతి రంగంలోనూ ముందండటం..అందులో కీలకమైన దేశ అంతర్గత భద్రతపై దృష్టి సారించింది కేంద్రం.. ఇందుకోసం దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడం పై పోలీస్ ఉన్నతాధికారుల వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది కేంద్రం. నవంబర్ 28- 30 మూడు రోజులపాటు రాయ్ పూర్ లో 60వ అఖిల భారత డీజీపీ-ఐజీపీల అత్యున్నత భద్రతా అధికారుల సమావేశాలు వేదిక కానున్నాయి. ఐఐఎం నయా రాయ్‌పూర్ క్యాంపస్‌లో జరగనున్న సమావేశాలలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వివిధ రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొంటారు. వికసిత భారత్ ? భద్రతా ప్రమాణాలు థీమ్ తో జరగనున్న అఖిల భారత డీజీపీ-ఐజీపీ సమావేశాల్లో పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతి పై సమీక్ష జరగనుంది..సురక్షిత భారత్ నిర్మాణం కోసం భవిష్యత్తు లక్ష్యాలపై రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు. వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, ఏఐ వాడకం పై చర్చలు జరగనున్నాయిఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో జరిగే 60వ అఖిల భారత డైరెక్టర్ జనరల్స్/ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ సమావేశంలో పాల్గొననున్నారు ప్రధాని మోదీ..నవంబర్ 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే సమావేశంలో ఇప్పటివరకు ఎదురవుతున్న కీలకమైన పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు.. వికసిత భారత్ జాతీయ దృక్పథానికి అనుగుణంగా సురక్షిత భారత్ ను నిర్మించడానికి భవిష్యత్తును



దృష్టిలో ఉంచుకుని ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి..వికసిత భారత్ ? భద్రతా ప్రమాణాలు అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగే ఈ సమావేశంలో, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధస్సు వాడకం వంటి కీలక భద్రతా అంశాలపై వివరణాత్మక చర్చలు విధినిర్వహణలో విశిష్ట సేవలందించిన పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకాలను ప్రధానమంత్రి అందజేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ పోలీసు అధికారులు.. భద్రతా నిర్వాహకులు విస్తృత శ్రేణి జాతీయ భద్రతా సమస్యలపై బహిరంగ, అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఈ సమావేశం ఒక కీలకమైన ఇంటరాక్టివ్ వేదికను అందిస్తుంది. నేరాలను పరిష్కరించడంలో, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో, అంతర్గత భద్రతా ముప్పులకు ప్రతిస్పందించడంలో వృత్తిపరమైన పద్ధతులను రూపొందించడం, పరస్పర సహకారం అందించుకోవడంతో పాటు, పోలీసు దళాలు ఎదుర్కొంటున్న సమస్యలు,కార్యాచరణ, మౌలిక సదుపాయాలు సంక్షేమ సంబంధిత సవాళ్ల పై ఈ సమావేశాల్లో చర్చలు జరగనున్నాయి. 2014 నుండి, ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం యొక్క ఫార్మాట్ నిరంతరం అప్‌గ్రేడ్ చేయబడుతుంది.., అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో అఖిల భారత డీజీపీ-ఐజీపీల వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అంతర్గత భద్రతను ముమ్మరం చేస్తున్నాయి గతంలో గౌహతి (అస్సాం), రాన్ ఆఫ్ కచ్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), టెకన్‌పూర్ (గ్వాలియర్, మధ్యప్రదేశ్), స్టాట్యూ ఆఫ్ యూనిటీ (కెవాడియా, గుజరాత్), పూణే (మహారాష్ట్ర), లక్నో (ఉత్తరప్రదేశ్), న్యూఢిల్లీ, జైపూర్ (రాజస్థాన్) , భువనేశ్వర్ (ఒడిశా)లలో డిజిపి, ఐజిపి సమావేశాలు జరిగాయి? ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ సంవత్సరం 60వ ఆఉబఖ/ఎఉబఖ సమావేశం ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరగనుందిప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ వార్షిక సమావేశాల్లో నిరంతరం ఆసక్తి కనబరుస్తూ, అర్థవంతమైన చర్చలను ప్రోత్సహిస్తూ, పోలీసింగ్ పై కొత్త ఆలోచనలు వెలువడే వాతావరణాన్ని పెంపొందిస్తున్నారు? అంతర్గత భద్రత విధాన విషయాలపై ప్రధానమంత్రితో కొందరు పోలీసులు నేరుగా తమ దృక్పథాలను, అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుంది..మూడు రోజులపాటు జరిగే సమావేశంలో కేంద్ర హోం మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, సహాయ మంత్రులు (హోం వ్యవహారాలు), రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల డీజీపీలు, కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు పాల్గొంటారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల హోం శాఖ అధిపతులు , ఆఎఉ, ాఖ హోదాల్లోని కొంతమంది ఎంపిక చేసిన అత్యాధునిక స్థాయి పోలీసు అధికారులు కూడా ఈ సంవత్సరం సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొంటారు

# అమెరికాలో కాల్పుల కలకలం

వాషింగ్టన్ డీసీలో వైట్‌హౌస్‌కు అత్యంత సమీపంలో జరిగిన కాల్పుల ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన నేపథ్యం లో అమెరికా ప్రభుత్వం ఆఫ్ఘనిస్థాన్ జాతీయులకు సంబంధిం చి కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ పౌరుల వలస దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను తక్షణమే నిరవధికంగా నిలిపివేస్తు న్నట్టు ప్రకటించింది. రెహ్మానుల్లా లకన్‌వాల్ అనే 29 ఏళ్ల ఆఫ్ఘన్ జాతీయుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సైనికులపై బుధవా రం కాల్పులకు తెగబడ్డాడు. ఈ దాడిలో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, నింది తుడిపై కాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) స్పందిస్తూ భద్రతాపరమైన అంశాలను సమీక్షించే వరకు ఆఫ్ఘన్ జాతీయుల వలస దరఖాస్తులన్నింటినీ నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా ప్రజల భద్రతే తమకు ముఖ్యమని తేల్చి చెప్పింది. హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ



నోయెమ్ మాట్లాడుతూ నిందితుడు బైడెన్ ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబర్ 8న 'ఆపరేషన్ అలైస్ వెల్కమ్' కింద అమెరికాలోకి ప్రవేశించాడని తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. థ్యాంక్స్‌గివింగ్ పండుగకు ముందు జరిగిన ఈ దాడి ఒక రాక్షస చర్య అని పేర్కొన్నారు. ఇది తమ దేశంపై, మానవత్వంపై జరిగిన నేరమని వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను 'భూమిపై ఉన్న నరకం'గా పేర్కొన్నారు.

## దివ్యాంగులకూ..
## ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!

ఇంటర్నెట్ డెస్క్: దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.

ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించి నంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయ పడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధిం చిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యం తరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు




చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది.

'సర్'ను గతంలో నిర్వహించలేదని ఇప్పుడు వద్దనడం సరికాదు

కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

# భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక

-మొదటిపేజీ తరువాయి

ఘనతలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కైరూట్ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లిన స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేశారు. వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. భారత అంతరిక్ష రంగంలో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామ న్నారు. స్పేస్ సెక్టార్‌లో కో-ఆపరేటివ్, ఎకో సిస్టమ్?ను తీసుకువచ్చామన్నారు. జన్ జీ అనుకున్నది సాధించేలా ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు. అంతరిక్ష రంగంలో ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇలా ప్రైవేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. "జన్‌జీ ఇంజినీర్లు, జన్ జీ డిజైనర్లు అవకాశాలు అందుకోవాలి. జన్‌జీ కోడర్స్, జన్ జీ సైంటిస్టులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి. ప్రైవేటు స్పేస్ టాలెంట్ మొత్తం ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు భారత స్పేస్ టెక్నాలజీ గమ్యస్థానంగా మారింది. భారత్‌లో అంతరిక్ష రంగ నిపుణులకు కొదవలేదు. భారత్‌లో నాణ్యమైన మ్యానుఫాక్చరింగ్ వ్యవస్థ ఉంది. మన దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే విధానాలు ఉన్నాయి. వేర్వేరు



రంగాల్లో పుట్టుకొచ్చిన స్టార్టప్‌లు విజయం సాధించాయి. ఎన్నో క్లిష్ట సమస్యలకు మన జన్ జీ పరిష్కారం చూపుతోంది. భారత జన్ జీలో ఎంతో క్రియేటివిటీ, పాజిటివిటీ ఉంది. భారత జన్ జీ ప్రపంచ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న నగరాలు, గ్రామాల నుంచి కూడా స్టార్టప్‌లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో కొత్తగా 1.50 లక్షల స్టార్టప్‌లు నమోదు అయ్యాయి." – నరేంద్ర మోదీ, ప్రధాని స్పేస్ రంగంలో ప్రైవేట్ సంస్థలను కేంద్రం ప్రోత్సహిస్తోంది : అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలను కేంద్రం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్‌ను స్కైరూట్ రూపొందించిందన్నారు. స్టార్టప్‌లకు కేంద్రం ఇస్తున్న సహకారానికి స్కైరూట్ విజయం ఒక ఉదాహరణ అని కొనియాడారు. స్పేస్ టెక్నాలజీలో భారత మేధస్సు, నైపుణ్యాన్ని మరోసారి చాటారని తెలిపారు. భారత యువతరం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. 2047లో చేపట్టే మూన్ మిషన్, గగన్‌యాన్‌కు అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శుభాంశుశుక్లా అంతరిక్షంలో 18 రోజులు గడిపి కొత్త చరిత్ర సృష్టించారని కిషన్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుభాంశు శుక్లా ప్రయాణం ఎందరో విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చిందన్నారు. చంద్రయాన్-3 భారత అంతరిక్ష రంగంలో గొప్ప మైలురాయి అని కొనియాడారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. ఆదిత్య ఎల్-1, నిసార్ ప్రయోగాలు ఇస్రో ఘనతలకు నిదర్శనమన్నారు. ఒకేసారి 400 ఉపగ్రహాలు పంపిన ఘనచరిత్ర ఇస్రో సొంతమన్నారు. యువ శాస్త్రవేత్తలకు కావాల్సినంత ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఇస్తోందని చెప్పారు. భారత స్పేస్ ఎకానమీ రూ.70,000 కోట్లు దాటిందని వివరించారు. 2030 నాటికి మన స్పేస్ ఎకానమీ రూ.4 లక్షల కోట్లు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పనులు మొదలు

**ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయా లతో ముందుకు వెళు తుందా, వెనక్కి వెళుతుందా.. అనే అనుమానాలు కలుగుతు న్నాయి. మరోవైపు విద్యుత్తు రంగ నిపుణుల నుంచి తీవ్ర ఆశ్చ ర్యం, అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి.నిర్ణయాలపై చర్చ మొద లైంది. రాష్ట్రంలో ఏటికేడాది పెరుగుతున్న విద్యుత్తు డిమాం డ్, అలాగే రాబోయే పదేండ్లకు ఎంత కరెం టు అవసరం, ఎంత ఉత్పత్తి అవసరమనేదానిపై క్యాబినెట్ భేటీలోచర్చించి, అధికా రులు తయారుచేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను చూసిన తరువాత రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు ప్లాంట్‌ను నిర్మించాలని, అలాగే పాల్వంచ, మక్తల్‌లలో థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలనే నిర్ణయాలపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తంఅవుతోంది.ఇప్పటికే ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తున్న కాలుష్యం, గుట్టలకొద్దీ పోగవుతున్న బూడిదను ఏం చేయాలో తెలియక అధికారులు అల్లాడుతుండగా.. మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచనపై విద్యుత్‌రంగ నిపుణుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి థర్మల్ విద్యుత్తు కన్నా.. రెన్యూవబుల్ (పునరుద్ధరణీయ) ఇంధన వనరుల ఉత్పత్తి, వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం అనేక రకాల పథకాలను అమలులోకి తీసుకొస్తోంది. పర్యావరణానికి విఘాతం కల్గించే థర్మల్ విద్యుత్తును మెల్లగా తగ్గిస్తూ.. సౌర, పవన, జల విద్యుత్తులపై దృష్టి సారించేలా మార్గదర్శకాలను కూడా కేంద్రం జారీచేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం క్యాబినెట్ సమావేశంలో ఇందుకు అనుగుణంగా.. 3,000 మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండ ర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.అలాగే కొత్తగా 2,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్‌ను కొనుగోలుకు వీలుగా టెండర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు రాష్ట్రం లో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఆసక్తిచూపే కంపెనీలను అవసరమైన భూమి, నీటిని కేటాయించాలనికూడా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రకటించారు. ఈ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ముందుగా మన డిస్కంలకే అమ్మాలనే షరతుపైకూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా.. రాష్ట్రంలో కొత్తగా స్థాపించే పరిశ్రమలు వాటి అవసరాలమేరకు సొంతంగా (క్యాప్టివ్) ఉత్పత్తి చేసుకు నేందుకు వీలుగా వెంటనే అనుమతులు ఇవ్వాలనికూడా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.నిజానికి ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న థర్మల్ విద్యుత్తు



కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి పీఎల్ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్)ను మెల్లమెల్లగా తగ్గిస్తూ వస్తున్నారు. సౌర, జల, వాయు విద్యు త్తు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఇలా థర్మల్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. తెలంగా ణ జోన్‌కో ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5580 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాలున్నాయి. 2023- 24లో 79.64 శాతం పీఎల్ఎఫ్‌తో విద్యుత్తును ఉత్ప త్తి చేయగా.. 2024-25లో 65.01 శాతం పీఎల్ఎఫ్‌తో థర్మల్ విద్యుత్తు ప్లాంట్ల లో ఉత్పత్తిని చేశారు.అదే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (నవంబర్ 13 నాటికి) కేవలం 56.03 శాతం పీఎల్ఎఫ్‌తోనే థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తుండటం గమనార్హం. పైగా యాదాద్రి థర్మల్‌లో మరో మూడు యూనిట్లు (2400 మెగావా ట్లు) వచ్చే సంవత్సరం నాటికి పూర్తిగా అందుబాటులోకి రా నుంది. దీనికితోడు ప్రైవేటు థర్మల్ ప్లాంట్ల నుంచి, అలాగే కేంద్రం నుంచి మనకు వస్తున్న థర్మల్ విద్యుతు ఉండనే ఉంది.ఇదీ కాకుం డా.. సింగరేణి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద మూడో యూనిట్ (800 మెగావాట్లు) పనులుకూడా ప్రారంభం అయ్యాయి. ఒకవంక థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) శాతాన్ని తగ్గిస్తూ... ఉత్పత్తిని తగ్గిస్తూనే.. మరోవంక కేంద్రం రెన్యూవబుల ఎనర్జీపై మార్గదర్శకాలను ఉటంకిస్తూ.. సౌర, వాయు, జల విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంపై ఫోకస్ పెట్టామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు కొత్తగా థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచన చేయడం విద్యు త్తు రంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకుల అసంతృప్తికి కారణమవుతోంది.సౌర విద్యుత్తు పగటిపూట ఉత్పత్తి అవుతుందని.. రాత్రిపూట, డిమాండ్ ఉన్నప్పుడు ఎలా అనే అనుమానాలకు పరిష్కారం చూపింది.. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్). మంగళవారమే తెలంగాణ జోన్‌కో ఆధ్వర్యంలో 750 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్తును నిల్వచేసి డిమాండ్ ఉన్నప్పుడు వాడుకునేలా గ్లోబల్ టెండర్లనుకూడా పలిచింది. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మందమర్రిలో ఒక మెగావాట్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్) నిర్మాణం పూర్తయ్యింది. రెండు రోజుల్లో దీనిని ప్రారంభించనున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇలాంటి బీఈఎస్ఎస్ లను ఏర్పాటు చేస్తామని సింగరేణి ప్రకటించిం ది. అంటే ఇంతవరకు లేని విధంగా సౌలభ్యం మనకు అందుబాటులోకి వచ్చింది.ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 5,580 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తున్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తోన్న బూడిదను ఏం చేసుకోవాలో అర్థంకాక.. అధికా రులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో సుమారు 10 కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద పేరుకుపోయిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలని క్యాబినెట్‌లో తీర్మానించడం.. పైగా అసలే బొగ్గు లేని మక్తల్ లాంటి ప్రదేశాల్లో థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై అధ్యయనం చేయాలనే క్యాబినెట్ నిర్ణయం వెను క ఏం జరిగి ఉంటుందనే ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. పర్యావరణహితమైన రెన్యూవబుల్ ఎనర్జీ, అలాగే గ్రీన్, క్లీన్ ఎనర్జీపై మంచి నిర్ణయాలు తీసుకున్నారని అందరూ అనుకు న్నారు. కానీ.. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు కేంద్రంతోపాటు.. పాల్వంచతోపాటు బొగ్గు గనులతో ఎలాం టి సంబంధంలేని మక్తల్‌లో థర్మల్ విద్యు త్తు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కూడా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం విస్మయం. రాష్ట్రంలో పరిస్థితులు సౌర, పవన, హైడ్రో, పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి అనుకూలంగా ఉండగా.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకున్న క్యాబినెట్.. మరోవైపు పర్యావరణానికి విఘాత కల్గిస్తున్న, ఇప్పటికే కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద నిల్వలను మనకు మిగిల్చిన థర్మల్ విద్యుత్తు కేంద్రాలను కొత్తగా నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడంతో.. ప్రభుత్వం ముందుకు వెళుతుందా.. వెనక్కి వెళుతుందా.. అనుమానాలు కలుగుతున్నాయి.

# పల్లెల్లో ప్రారంభమైన మొదలైన సందడి

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లాలో ఎన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది. స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు రావడం తో పల్లెలు వేడెక్కాయి. పల్లెల్లో మద్యం ఏరులై పారనునీది. అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్లు చేసి అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్లు చేసి మా ఇంట్లో ఇన్ని ఓట్లు ఉన్నాయి అంటూ మచ్చిగా చేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది.స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామంలో ఎన్నికల జోష్ కనిపిస్తుంది. రంగారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ధపాల వారిగా పంచాయతీ, వార్డుల రిజర్వేషన్ విడుదల చేశారు.ఆయా రిజర్వేషన్ ప్రకారంగా పోటీ చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికే అధికార పార్టీ నేతలు ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, జనరల్ స్థానాలకు పోటీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని రాజకీయ నాయకులు విశ్లేషణ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో 526 పంచాయితీలు, 4668 వార్డులకు ఎన్నికలు మూడు విడతలో జరిగనున్నాయి.తొలి విడుత నవంబర్ 27 నుంచి నామినేషన్లు, పోలింగ్, ఫలితాలు డిసెంబర్ 11, రెండో విడత నవంబర్ 30 నుంచి నామినేషన్లు, డిసెంబర్ 14 పోలింగ్, ఫలితాలు, మూడో విడత డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు, డిసెంబర్ 17 పోలింగ్, ఫలితాలు ఉండవున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లాలో సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.రంగారెడ్డి జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకారంగా కేటాయించిన స్థానాల్లో పోటీ చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రయత్నాలు చేశారు. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. దీంతో రిజర్వేషన్ లు తరుమారు కావడంతో జనరల్ స్థానాల్లో కూడా బిసి వర్గాలు పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అయా నియోజ కవర్గం ఉన్న ఎమ్మెల్యేలు ఎవరెవరిని పోటీలో నిలపలని ఆలో చన చేస్తున్నారు. జిల్లా లోని చేవెళ్ల, షాద్‌నగర్, ఆమనగల్లు ( కల్వకుర్తి), మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గంలో 526 పంచాయతీలు, 4668 వార్డు లను కైవసం చేసుకోవడానికి పార్టీ లు సిద్ధం అవుతున్నాయి.వీటి పరిధిలో 4682 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.ఆయా నియోజకవర్గంలో అధికార పార్టీనేతలు గెలుపు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దానికి తోడు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో బీజేపీ, ఇతర పార్టీలు కలిసి పోటీ చేస్తున్నారో.. లేదో ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటికే ఆయా నియోజకవర్గంలో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పైచేయి వివిధ పార్టీలు సాధించేందుకు సిద్ధమయ్యారు.ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సమయం దగ్గరపడుతున్న తరుణంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలో దింపేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి.రిజర్వేషన్ మాట పక్కన పెడితే ఈ సారి ఏది ఏమైనా మనం అనుకున్న అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలని రహస్య ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి ప్రధాన పార్టీలకు ఎవరికి మద్దతు ఇస్తే వారిదే విజయం పొందే అవకాశాలను పార్టీలు, కొంతమంది అభ్యర్థులు చక్రం తిప్పనున్నారు.

**42 శాతం అమలుకు ప్రతిపాదన..**

తెలంగాణలో మొత్తం 12,735 గ్రామ పంచాయతీలకు బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ల సంఖ్య కేవలం 2,176 మాత్రమే. అంటే 17.08% రిజర్వేషన్లు అమలు కావడం జరిగింది. కొన్ని జిల్లాలలో తీవ్ర వైవిధ్యంతో, భద్రాద్రి జిల్లాలో అతి తక్కువగా బీసీలకూ ఒక్క రిజర్వేషన్ కేటాయింపులు లేవు. మరోవైపు సిద్దిపేట జిల్లా 508 స్థానాలకు 136 కేటాయించారు. గత ఎన్నికలలో బీసీలకు 20% రిజర్వేషన్లు ఉన్నా, రొటేషన్ల వల్ల ఈసారి సంఖ్య తగ్గడం జరిగింది.ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని చాలా ప్రతిపాదనలు చేసినప్పటికీ, కోర్టు కేసులు వలన ఇప్పటివరకు ఈ రిజర్వేషన్ల అమలు నిలిపివేయాల్సి వచ్చింది. తెలంగాణ హైకోర్టు ప్రభుత్వం జారీ చేసిన 42% రిజర్వేషన్ ఆర్డర్ ను నిలిపివేసింది, కారణంగా ఇది 50% సుప్రీంకోర్టు నిర్ణయాన్ని మించిపోతుందని వాదనలు వినిపించాయి, మొత్తం రిజర్వేషన్ల శాతం 67% కు చేరువైందని తెలిపింది. ఈ సమస్యలు ఇంకా తీర్చలేకపోయాయి. ఇదే సమయంలో, ప్రభుత్వం దీనిని ప్రత్యేక జీవోల ద్వారా అమలు చేయాలని యత్నిస్తోంది, కానీ చట్టబద్ధమైన అనుమతులు ఇంకా గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు బీసీ పదవుల కేటాయింపులో స్పష్టత లేకపోవడం, వారి రాజకీయ ప్రవేశాన్ని నిరోధించడంతో కూడా తీసుకున్నవి. ఇదే సమయంలో స్థానిక సంస్థల రాజకీయ స్వరూపంలో, సామాజిక న్యాయం విషయంలో ఈ వివాదాలు పెద్దగా ప్రతిఫలిస్తున్నాయి.

## ఇండస్ట్రీయల్ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదు

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు**

తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు. " ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

## పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించా లని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శ కత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.


## అసలు యుద్ధం 2028లో ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఓఎస్డీని ప్రశ్నించిన సిట్

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓఎస్డీ రాజశేఖర్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రశ్నించింది. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. గురువారం జూబ్లీహిల్స్ పీఎస్‌లో రాజశేఖర్‌రెడ్డి విచారణకు హాజరయ్యారు. రెండు గంటలపాటు విచారణ జరిపి ఆయన




స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు సిట్ అధికారులు. గత ఏడాది మార్చిలో ఈ కేసు నిందితుడు రాధా కిషన్(టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ) ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే కేసీఆర్ ఓఎస్డీని విచారించినట్లు తెలుస్తోంది. రాధాకిషన్ తన స్టేట్‌మెంట్‌లో మాజీ సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావించారు. కేసీఆర్ కుటుంబం సభ్యులు, పార్టీలో సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకు తాము పని చేశామని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలోనే పదేళ్లపాటు కేసీఆర్‌కు ఓఎస్డీగా పని చేసిన రాజశేఖర్ రెడ్డిని సిట్ ప్రశ్నించింది.

# దక్షిణ భారతదేశ విజ్ఞాన యాత్రలో రాజేంద్రనగర్ వ్యవసాయ విద్యార్థులు








**రాజేంద్రనగర్,నవంబర్27(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు పది రోజులపాటు దక్షిణ భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధన విభాగాలను సందర్శించడం జరిగింది.కోయంబత్తూర్ లోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కళాశాల మరియు కీటక శాస్త్ర మ్యూజ్యిం సందర్శించి అక్కడ జరుగుతున్న సాంకేతిక పరిజ్ఞాన అంశాల గరించి తెలుసుకోవడం జరిగింది.దాంతోపాటు కేంద్రీయ చెరుకు పరిశోధన సంస్థను సందర్శించి చెరుకు పంటపై జరుగుతున్న పరిశోధనలు నూతన రకాల గురించి తెలుసుకోవడం జరిగింది. మరియు క్షేత్ర ప్రదర్శన చేసి చెరకు బ్రీడింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఊటీ లోని కేంద్రీయ బంగాళదుంప పరిశోధనా విభాగాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వివిధ రకాల పరిశోధనలు నూతన రకాలు పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. అలాగే ఊటీలోని బొటానికల్ గార్డెన్,చాక్లెట్ ఫ్యాక్టరీ ని కూడా సందర్శించడం జరిగింది. దీంతోపాటు మైసూర్ లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మైసూర్ ప్యాలెస్ ని సందర్శించి దాని యొక్క చారిత్రక నేపథ్యం గురించి తెలుసుకోవడం జరిగింది.అలాగే బెంగళూరులోని భారతీయ ఉద్యాన పరిశోధనా సంస్థను సందర్శించడం జరిగింది.అక్కడ వివిధ రకాలైన పండ్లు, కూరగాయలు, పూల పంటలకు సంబంధించిన నూతన రకాల క్షేత్ర ప్రదర్శనలను తిలకించడం జరిగింది.విజ్ఞాన యాత్రలో భాగంగా కర్ణాటకలోని కర్ణాటక రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం గాంధీ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఈ విజ్ఞాన యాత్రలో 127 మంది మూడవ సంవత్సరం విద్యార్థులతో పాటు బోధన సిబ్బంది డా.చైతన్య,డా.ప్రభాకర్ రెడ్డి, డా.రజి,డా.అర్చన పాల్గొన్నారు.

# ద్వంద్వ పోకడల పంచాయతీ



ఇప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ పరిస్థితి అలాగే ఉంది. పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నదన్న నేపథ్యంలో మన పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఉన్నంత గందరగోళంగా ఏ రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ లేదు. ఒకేవరలో రెండు కత్తులు ఇమడలేని విధంగా మన పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒకే అధికార పరిధిలో రెండు పదవులు సృష్టించి అధికారులు, ప్రభుత్వాలు తమాషా చూస్తున్నారు తప్ప మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో అధికార విభజన సమస్యలు లేకుండా చూసేందుకు ఇష్టప డడం లేదు? ఉన్న లోపభూయిష్టమైన పంచాయతీ రాజ్ వ్యవస్థ స్వరూపాన్ని మూడంచెల అధికారస్థాయిగా వికేంద్రీ కరణ చేయడానికి బదులు, నాలుగు అంచెలుగా అస్తవ్యస్త అధికార విభజన చేయడంతోపాటు, అధికార విభజనలో అస్పష్టతతో చోద్యం చూస్తున్నారు. ఒకే అధికార పరిధిలో రెండు పదవులు పెట్టి రాజకీయ సవతి పోరుకు తెరలేపడమేకాక, ఒకే అధికార పరిధిలో రెండు ఎన్నికలను జరిపి, ఎన్నికల పేరుతో ఎంతో ప్రజాధనం వృథా చేస్తున్నారు. అదేమిటో పరిశీలన చేద్దాం. వాస్తవంగా గ్రామ సర్పంచ్, మండలం ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల (ఎంపిటిసి) అధికార పరిధి ఒక్కటే, అయితే, పదవులే వేర్వేరు. ఎన్నికలు మాత్రం రెండు పదవులకు జరగాలి. సర్పంచ్, ఎంపిటీసి ఇద్దరూ ఒకే మండల పరిషత్తులో సభ్యులుగా ఉండి ఆయా గ్రామాల నుండి ద్విప్రాతినిధ్యం వహించుతారు. ఎవరు సమావేశంలో సమస్య లేవనెత్తినా ఒక్కటే అంశం. ఇకపోతే మండల స్థాయిలో మండల పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా ప్రాదేశిక నియోజికవర్గం సభ్యులది ఒకే అధికార పరిధి. అంతేకాదు ఒకే మండలం నుండి జిల్లా పరిషత్తులో రెండు ప్రాతినిధ్యాలు అవసరమా? అంతేకాదు, మండలంలో ఎంపిటిసి, జిల్లాలో జడ్‌పిటిసిలకు మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వరకే ప్రాధాన్యత ఉంటుంది. అటుతర్వాత వారి అధికారాలు తాలింపులో కరివేపాకు మాదిరే! ఇకపోతే గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నిక, మండలస్థాయిలో జెడ్‌పిటిసి, మండల పరిషత్తు ఎన్నికల వలన రెండు ఎన్నికల నిర్వాహణ ఖర్చుతోపాటు, ఐదేండ్ల పాటు ఎంపిటిసి, సర్పంచ్, జెడ్‌పిటిసిలకు నెల సరిగా ఇచ్చే గౌరవ వేతనం, సౌకర్యాలు కల్పనకు అవుతున్న ఖర్చు ప్రజలపైనే అదనపు భారం మోపుతున్నారు తప్ప నిక్కచ్చిగా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం, ఎన్నికల పద్ధతి మార్పు చేసుకుంటే! ఈ అధికార విభజన గందరగోళం, ఎన్నికలు, గౌరవ వేతనం పేరుతో చేసే ఖర్చులు ఆదా అయ్యే అవకాశం ఉంది.

ఒకసారి మన మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులను పరిశీలన చేసినట్లైతే మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఇంత గందరగోళంగా ఎందుకు తయారైంది? అనే అంశం అవగతం అవుతుంది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1955లో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థకు రూపకల్పన చేసి, అధికార విభజన కూడా చేశారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ ఎన్నికల ద్వారా ఎన్నిక అవుతారు. ఎన్నికైన సర్పంచ్‌లు బ్లాక్ అధ్యక్షుడును పరోక్ష పద్ధతిలో ఎన్నిక అవుతారు. ఈ బ్లాకు అధ్యక్షులు అందరూ కలిసి పరోక్ష ఎన్నిక ద్వారానే జిల్లా పరిషత్తు చైర్మన్‌ను ఎంపిక చేసుకునేవారు. అంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా జరిగితే, పరోక్షంగా బ్లాకు, జిల్లాస్థాయి ఎన్నికలు అన్ని పూర్తి అయ్యేవి. అటు తర్వాత 1970 దశకంలో మాధ్యమిక వ్యవస్థ అయిన బ్లాకు స్థానంలో పంచాయతీ సమితి ఏర్పాటు చేశారు. ఇక 1977 నుండి 1987 మధ్య అనేక మార్పులు జరిగాయి. పంచాయతీ సమితి అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక పరోక్ష ఎన్నిక నుండి ప్రజలే నేరుగా ఎన్నుకునే విధంగా ఎన్నికల విధానం మార్చారు. అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీ రాజ్, రెవెన్యూ వ్యవస్థ స్వరూపం మార్చివేశారు. పాలనా సౌలభ్యం పేరుతో పంచాయతీ సమితి వ్యవస్థను రద్దుచేసి మండలం ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు పేర్లతో నామకరణం చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఎన్నికకు నేరుగా ఎన్నికలు జరిపించారు. అటు తర్వాత ఆయనే మండల ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపిటిసి) జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్‌పిటిసి) లుగా విభజించి ఎన్నికలు జరిపించారు. దీనితో మూడంచెల వ్యవస్థ కాస్తా గందరగోళంగా మారిపోతుంది. అటు తర్వాత 1992 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ ఆర్టికల్ 243 ననుసరించి స్థానిక స్వపరి పాలనా సంస్థలకు స్వయం పాలనా హక్కుగా గిరిజనులకు పీసా చట్టం లాంటి హక్కులు సంక్రమింప జేయడంతో మన స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం అయింది. అయితే ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సర్పంచ్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపి, ఎంపికైన వారి ద్వారా పరోక్ష ఎన్నిక ద్వారా మండల పరిషత్తు, జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత 2018లో కెసిఆర్ నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని తెచ్చినప్పటికీ తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడంతప్ప అందులో కొత్తదనం పెద్దగా ఏమీ లేదు. ఉన్న ఎన్నికల విధానాన్నే యథాతథంగా కొనసాగిస్తూ వచ్చారు. ఫలితంగా పంచాయతీ, మధ్యమ స్థాయి, ఉన్నత స్థాయి లో రెండు రకాల ప్రజాప్రతినిధులు వ్యవస్థలు వచ్చి గందరగోళంగా, ప్రజలకు భారంగా మారింది. వాస్తవంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల పరిధి దరిదాపు ఒక్కటే! ఇక అధికారాలు విషయానికి వేస్తే ఎంపిటిసిలకు మండలాధ్యక్షుల ఎంపిక, తొలగింపు అంశాలలో ప్రాధాన్యత తప్ప గ్రామ పంచాయతీపై మరే అధికారాలు లేవు. ఇక సర్పంచ్ గ్రామ పరిపాలనపై పూర్తి ఆధిపత్యం ఉంటుంది. మండల పరిషత్తు సమావేశంలో పాల్గొనే హక్కు ఉంటుంది కానీ, ఓటింగ్ విషయంలో, బిల్లుల, బడ్జెట్ ఆమోదం లాంటి ఎలాంటి హక్కులు లేకపోవడం వలన, మండల పరిషత్తు సమావేశంలో తమ సమస్యలు ప్రశ్నించడం తప్ప, మండల అధ్యక్షుడు, అధికారులను నియంత్రణ చేసే ఎలాంటి అధికారం లేని నామమాత్రపు సభ్యులుగా సర్పంచ్‌లు మండల పరిధిలో ఉంటారు. ఇక జిల్లా స్థాయి లో కూడా అదే పరిస్థితి ప్రత్యేకంగా ఎన్నికైన జెడ్‌పిటిసి సభ్యులు జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక చేసే, లేక అవిశ్వాసం పెట్టగల అధికారం కలిగి ఉంటారు. ఇక జిల్లా పరిషత్తు సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు పాల్గొన్నా, మండలంలో సర్పంచ్‌లు ప్రాతినిధ్యం మాదిరే ఇక్కడ మండలం అధ్యక్షుడు అధికారాలకు కత్తెర వేయబడుతుంది. అంటే దీన్ని బట్టి మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నికల విధానం, అధికారాల విభజన, అధికార పరిధి అంతా గందరగోళంగా మార్చివేశారు. ప్రభుత్వాలు మారుతున్నా అదే అధికార విభజన, అదే ఎన్నికల విధానం తప్ప అనర్థదాయకం అయిన, ఖర్చుతో కూడిన ఎన్నికల విధానం సంస్కరణ చేద్దామనే ఆలోచనకు ఎవరూ సాహసించడం లేదు. ఒక్క గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రత్యక్షంగా నిర్వహిస్తే, పరోక్ష ఎన్నికల ద్వారా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం అయ్యే అవకాశం ఉన్నా కొత్త ఒక వింత పాత ఒక రోతలాగా మన పంచాయతీ రాజ్ వ్యవస్థను చూస్తూ, అధికారాలు విభజన గందరగోళం, మూడంచెల వ్యవస్థకు బదులు, ఆరో వేలులాగా నాలుగంచెల వ్యవస్థను ఏర్పరచి చేతులు దులిపేసుకుంటున్నారు. కనుక స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ప్రాధాన్యత ఇటీవల కాలంలో పెరిగింది. పనికి ఆహార పథకం, సమీకృత గ్రామీణ అభివృద్ధి నిధులుకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం పారిశు ద్ధ్యం, పచ్చదనం పేరుతో గ్రాంట్లు విడుదల చేయడంతో కాస్తా గ్రామీణ ప్రాంతం రూపురేఖలు మారాయి. వైకుంఠధామాలు, రైతువేదికలు, సచివాలయాలు, క్రీడా ప్రాంగణాలు, పారిశుద్ధ్య సిబ్బంది, సిమెంట్ రోడ్లు లాంటి సౌకర్యాలు మెరుగైన నేపథ్యంలో మన స్థానిక స్వపరిపాలన సంస్థల్లో స్పష్టమైన మార్పులు చేయడం, తప్పులు సరిదిద్దడం, స్పష్టమైన అధికార విభజన చేయడం అత్యవసరమే! అందుకు వివిధ రాష్ట్రాలలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థ అధ్యయనం ఎంతో కొంత తోడ్పడే అవకాశం ఉంది. స్థానిక స్వపరిపాలన వ్యవస్థను సరైన మార్పులు తో పటిష్టం చేయవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.

## సంపాదకీయం

# నితీశ్ ప్రభుత్వ సుస్థిర మనుగడ సాధ్యమా?

ఇరవైఏళ్ళ ప్రభుత్వ వ్యతిరేకతతో, వయస్సు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నితీశ్‌కుమార్ మరోసారి బీహార్‌లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసంభవం అని ఎన్నికల ముందు చాలామంది అంచనా వేశారు. అయితే ఎవ్వరూ ఊహించని రీతిలో ఘనవిజయం సాధించడమే కాకుండా, ప్రతిపక్షాల ఉనికిని ప్రశ్నార్థకం కావించారు. 2025 బీహార్ ఎన్నికల పోరాటంలో నితీశ్ నాయకత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఎన్నడూలేని విధంగా సంపూర్ణ మద్దతు అందించారు. ఎందుకంటే ఎన్నికల ఫలితాలు కేవలం నితీశ్ రాజకీయ భవిష్యత్‌ను మాత్రమే కాకుండా తన రాజకీయ భవిష్యత్‌పై సైతం కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. బహుశా నితీశ్‌కు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు. ఫలితాలు రాగానే ప్రధానితో కనిపించిన ఉత్సాహం, మిత్రపక్షాలకు ధన్యవాదాలు తెలిపిన విధానం చూస్తే గతంలో ఆయన ఆ విధంగా వ్యవహరింపలేదని గుర్తింపవచ్చు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు గెలిపించబోతున్నట్లు దేశమంతా ప్రచారం చేసుకుంటే, 240కు మించి సీట్ల సాధించలేకపోయారు. మోడీ 'ప్రజాకర్షణ' ఓవిధంగా మసకబారింది. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలలో బిజెపి ఘనవిజయాలు సాధించినా అందుకు ఆర్‌ఎస్‌ఎస్ క్షేత్రస్థాయిలో అమలు చేసిన వ్యూహాలే ఎక్కువ కారణంగా అందరూ భావించారు. బీహార్‌లో గెలుపు సాధింపలేకపోతే ఇక ఓటర్లపై 'మోడీ ఆకర్షణ' ప్రభావం ఉండబోదనే నిర్ణయానికి దేశంలో అందరూ వచ్చే ప్రమాదం ఉంది. ముందుగానే ఈ ప్రమాదం గుర్తించడంతో, గత ఎన్నికలలో చిరాగ్ పాశ్వాన్‌ని చీల్చి, నితీశ్ పార్టీ పోటీచేస్తున్న సీట్లలో అభ్యర్థులను నిలబెట్టి ఆ పార్టీ అతి తక్కువ సీట్లు గెలుపొందేటట్లు చేశారు. ఈసారి కూడా ప్రశాంత్ కిషోర్‌తో జట్టుకట్టి నితీశ్‌ను ఓడించేందుకు చిరాగ్ సిద్ధమవుతున్న సమయంలో బిజెపి కట్టడిచేసింది. గతంలో ఎన్‌డిఎ నుండి విడిపోయిన వారిని తిరిగి తీసుకొొచ్చి అభేద్యమైన కూటమిని ఏర్పాటు చేసి, చెల్లాచెదురైన ఇండియా కూటమిని చిత్తు చేయడంలో బిజెపి ప్రత్యేక శ్రద్ధ చూపింది. గతంలో మాదిరిగా జెడి(యు)ను మరింత బలహీనంగా చేస్తే మోడీ నాయకత్వంకే ముప్పు అని భయపడ్డారు. దానితో ఆ పార్టీ స్థానాల సంఖ్య రెట్టింపు అయింది (2020లో 43 సీట్ల నుండి 2025లో 85 సీట్లకు). బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించినా ఆ పార్టీ స్థానాల సంఖ్య 74 నుండి 89కి మాత్రమే పెరిగాయి. మహిళలు, ఇబిసిలు, మహాదళితులలో నితీశ్ ఇప్పటికీ ఎదురులేని మద్దతు పొందుతూ ఉండడంతో ఆయన నాయకత్వానికి మద్దతు ఇస్తూ, ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగించక తప్పని పరిస్థితులు బిజెపికి ఏర్పడ్డాయి. 2014 ఎన్నికల ముందు కేవలం మోడీ నాయకత్వానికి మద్దతు ఇవ్వలేకనే ఎన్‌డిఎకు దూరమైన నితీశ్ కుమార్, ఇప్పుడు మోడీ నాయకత్వం జాతీయ స్థాయిలో బలపడేందుకు కీలకమైన వ్యక్తిగా మారారు. గత ఏడాది జనవరిలో లోక్‌సభ ఎన్నికల ముందు కూడా ఇండియా కూటమి నుండి నితీశ్ ఎన్‌డిఎ కూటమిలోకి మారకపోయి ఉంటే, మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ప్రశ్నార్థకంగా మారి ఉండెడిది. బిజెపి సీట్ల సంఖ్య 240 నుండి మరింతగా తగ్గిపోయి ఉంటే ప్రధాన మంత్రి పదవి చేపట్టేందుకు మోడీ వెనుకడుగు వేసి ఉండేవారని చాలామంది భావిస్తున్నారు. బీహార్ లోని 40 సీట్లలో 30 సీట్లను నితీశ్ రావడంతో ఎన్‌డిఎ గెల్చుకుంది. ఆ విధంగా మోడీని రాజకీయంగా నితీశ్ రెండు సార్లు ఆదుకున్నారని చెప్పవచ్చు. అసలు మోడీకి వ్యతిరేకంగా బిజెపియేతర పక్షాలను ఓ వేదికపైకి తీసుకు వచ్చి, ఇండియా కూటమి ఏర్పాటుకు బలమైన కృషి చేసింది నితీశ్ కావడం గమనార్హం. దానితో సహజంగానే ఆయన ఆ కూటమికి నాయకత్వం వహించాలని ఆశించారు. అయితే, అదే జరిగితే ఆయనే కాబోయే ప్రధాని అభ్యర్థి కాగలరనే భయంతో ఒకవంక రాహుల్ గాంధీ, మరోవంక మమత బెనర్జీ అడ్డుతగలడంతో ఆయనకు ఆ కూటమి నుండి బైటకురాక తప్పలేదు. ఆ విధంగా ప్రధాని అభ్యర్థిగా దాదాపు దశాబ్దంపాటు ప్రచారంలో ఉన్న నితీశ్ తన రాష్ట్రానికి పరిమితం కావలసివచ్చింది. గతంలో సైతం కాబోయే ప్రధానిగా ప్రచారం పొందిన సర్దార్ పటేల్, ఎన్‌డి తివారి, శరద్‌పవర్, ఎల్‌కె అద్వానీ, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు రాజకీయంగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది. అయితే నితీశ్ స్వరాష్ట్రంలో తన పట్టును మాత్రం నిలబెట్టుకుంటూ వచ్చారు. నితీశ్‌ను ఇండియా కూటమి నుండి వెళ్లకుండా అడ్డుకోగలిగి ఉంటె బిజెపి సీట్ల సంఖ్య మరింతగా తగ్గిఉండెడిది. నితీశ్ రాకతో సీట్లు 240కు తగ్గినా, నితీశ్, చంద్రబాబు నాయుడుల కీలక మద్దతుతో మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. నితీశ్‌ను కోల్పోయిన కారణంగానే ఇండియా కూటమి బీహార్‌లో సైతం ఘోర పరాజయం ఎదుర్కోవలసి వచ్చింది. తనకు ప్రతికూలంగా మారిన పరిస్థితులను సైతం సానుకూలంగా మార్చుకోవడంలో బిజెపి కొంతకాలంగా రాటుతేలుతుంది. అదే కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల్లో విజయంకోసం కన్నా తమ కుటుంబం పట్టు కాపాడుకొనే ప్రయత్నంలో రాజకీయంగా వరుస పరాజయాలకు గురికావాల్సి వస్తుంది. బీహార్ ఫలితాలతో ఇండియా కూటమి రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ కూటమికి ఓ నాయకత్వం గాని, అజెండా గాని, కనీసం తరచూ సమావేశాలు జరుపుతూ ఉండటం గాని లేకుండాపోయింది. చివరకు పార్లమెంట్ సమావేశాల్లో చెప్పుకోదగిన ఉమ్మడి ప్రయత్నాలు కూడా కనిపించడం లేదు. బీహార్ ఎన్నికల ఫలితాలు రాగానే ప్రధాని మోడీ ప్రసంగం వింటే కాంగ్రెస్‌కు, ప్రాంతీయ పార్టీలు మధ్య మరింత అగాధం పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవాలలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ 'ప్రతికూల రాజకీయాల్లో' మునిగిపోవద్దని, దాని నుండి దూరంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ తన మిత్ర పార్టీల ఓటు బ్యాంకులను మింగేసే 'పరాన్నజీవి' అని ఆయన హెచ్చరించారు. కొద్దిరోజులలో కాంగ్రెస్ పార్టీలో మరో చీలిక అనివార్యం అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది జరుగబోయే రాష్ట్రాలలో కాంగ్రెస్, -బిజెపియేతర పార్టీలు బలమైన ఉనికి కలిగి ఉండడంతో కాంగ్రెస్ గురించి ప్రాంతీయ పార్టీలను హెచ్చరించే ప్రయత్నం చేశారు. టిఎంసి పాలిత పశ్చిమ బెంగాల్, డిఎంకె పాలిత తమిళనాడు, వామపక్ష పాలిత కేరళలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇప్పుడు బిజెపి ప్రధానంగా బీహార్ తర్వాత బెంగాల్ పై దృష్టి సారిస్తోంది. అక్కడ టిఎంసితో కాంగ్రెస్ చేతులు కలపకుండా నివారించే ప్రయత్నంచేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మరోవంక, ఇంతటి ఘనమైన విజయం సాధించినా బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని భావించలేం. వచ్చే ఐదేళ్లలో అక్కడ ఎన్ని రాజకీయ మార్పులైనా జరిగే అవకాశం లేకపోలేదు. బీహార్‌లో తమ నేత ముఖ్యమంత్రి కావాలని బిజెపి బహిరంగంగానే తమ లక్ష్యాన్ని వెల్లడిస్తూ వస్తుంది. కీలకమైన హోం మంత్రిత్వ శాఖను ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి దక్కించుకోవడం ద్వారా కాబోయే ముఖ్యమంత్రిగా ప్రజలలో ఆయనకు గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నం ప్రారంభమైనదని చెప్పవచ్చు. నితీశ్ కుమార్ గెలుపుకు ప్రధానమైన కొన్ని సామాజిక వర్గాలలో ఆయనపట్ల తిరుగులేని నమ్మకం ఏర్పడటంతో పాటు పరిపాలన దక్షుడిగా, 'జంగిల్ రాజ్' లో శాంతిభద్రతలు కొనసాగేటట్లు చేయడం, మహిళల సంక్షేమంపట్ల ప్రత్యేక దృష్టి సారించడం ప్రధాన కారణం అన్నది అందరికీ తెలిసిందే. పైగా, సుదీర్ఘకాలం కులాల సమీకరణలో రాజకీయాలు కేంద్రీకృతం అయిన రాష్ట్రంలో మొదటిసారి మహిళా సంక్షేమం, యువత, ఉద్యోగాలు వాటిని సామాజిక అంశాలను ప్రధాన రాజకీయ అజెండాగా మార్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. ఈ విషయంలో ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ సొంత పార్టీలోనే విశ్వాసం పొందలేకపోయారు. ఇప్పటికే పరిపాలనలో మంచి అనుభవం ఉన్న ఇబిసి వర్గానికి చెందిన సామ్రాట్ చౌదరి హోం మంత్రిగా శాంతిభద్రతల విషయంలో సైతం చెరగని ముద్ర వేసేటట్లు చూడటం ద్వారా బీహార్ ప్రజలలో ప్రజాకర్షణ గల నాయకుడిగా ఎదిగే విధంగా బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. అది జరిగితే, జెడి(యు)లో చీలిక తీసుకురావడం, నితీశ్ కుమార్ ను ఒంటరి చేయడం పెద్ద కష్టం కాబోదు. ఇప్పటికే జెడి(యు) నాయకులు అనేకమంది బిజెపికి సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. అయితే, ప్రజావ్యతిరేకత రానివిధంగా బీహార్‌లో పాగావేయాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది.

# బాలుగురుస్వామి కలిసిన అయ్యప్ప స్వాములు





**నిజాంపేట,నవంబర్27(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి స్వాములు అయ్యప్ప ఆలయ సన్నిధిలో గురువారం బ్రహ్మశ్రీ సంకేపల్లి బాలు పంతులు గురు స్వామిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్తీక మాసంలో ఎంతో పవిత్రంగా అయ్యప్ప స్వామి మాల ధరించి కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ స్వామివారిని కొలుస్తున్న అయ్యప్ప స్వాములకు హరిహర పుత్రుని అనుగ్రహం ఉండాలని గ్రామంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి స్వాములు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రంజిత్ గౌడ్,యాద గౌడ్,నవీన్ రెడ్డి కృష్ణకాంత్ బాల్ నర్సాగౌడ్, శ్రావణ్ సతీష్ గోపి గ్రామస్తులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ చంద్రకాంత్ గౌడ్,బండారి ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం బేషరతుగా ఎస్ఐ మెమోను రద్దు చెయ్యాలి..



గంజి రఘునాథ్ డిమాండ్

**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్27 (సూర్యరేఖ)** అయ్యప్ప మాలదారుడైన ఎస్ఐకి మెమో జారీ చేసి విధుల నుండి తొలగించినందుకు పోలీస్ శాఖ తీరుకు వ్యతిరేకంగా సైదాబాద్ మెయిన్ రోడ్ వీరాంజనేయ దేవాలయం నుండి సౌత్ ఈస్ట్ డిసిపి కార్యాలయం వరకు నిర్వహించిన నీరసం ర్యాలీ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో బృందం పాల్గొన్నది. నీరసం ర్యాలీని అడ్డగించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ... కాంచన్బాగ్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తు అయ్యప్ప మాలదారుడైన కారణంగా కృష్ణకాంత్ ఎస్ఐకి పోలీస్ శాఖ మెమో జారీ చేయడం ఒక్క వర్గంపై కక్షపూరితంగా వ్యవహరించినట్టు ఉన్నదన్నారు.ప్రభుత్వం సర్వమతాలను సమానంగా చూడాలని,ఒక్క వర్గానికి ప్రార్థనలకు సమయం కేటాయించి హిందువులకు మెమోలు జారీచేయడం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వం బేషరతుగా మెమోను రద్దు చెయ్యాలని గంజి రఘునాథ్ డిమాండ్ చేసారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడలకు నిజాంపేట విద్యార్థి ఎంపిక..



**నిజాంపేట,నవంబర్27(సూర్యరేఖ)** 69ఎస్ జిఎఫ్ క్రీడల్లో భాగంగా తూప్రాన్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ సెలక్షన్స్ యు/14 విభాగంలో నిజాంపేట విద్యార్థి కే.బద్రీనాథ్(8వ తరగతి)సెలెక్ట్ కావడం జరిగింది. మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటరని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, పిడి ప్రవీణ్ తెలిపారు.విద్యార్థి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# సొసైటీపై ఫిర్యాదు అవాస్తవం

భూమి లేకున్నా అప్పులు ఇవ్వాలని డిమాండ్..
సొసైటీలో అవినీతి జరిగితే పూర్తి బాధ్యత వహిస్తాం..
సొసైటీ చైర్మన్ బాపురెడ్డి



**నిజాంపేట,నవంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతి జరిగినట్లు బుధవారం కొందరు డిసిఓకు ఫిర్యాదు చేయడంపై సొసైటీ చైర్మన్ బాపురెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రాథమిక సహకార సంఘం ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రతి సంవత్సరం జనరల్ బాడీ మీటింగ్ క్రమం తప్పకుండా ఆరు నెలలకు ఒకసారి మీటింగ్ ఏర్పాటు చేసామన్నారు. ఈ మీటింగ్ లో అందరి సభ్యుల సంతకాలు కూడా పెట్టడం జరిగింది. అయినా పొంతనలేని ఆధారాలు లేకుండా సొసైటీపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారిని ప్రశ్నించారు.ఎన్నికలు సమీపిస్తున్నందున కొందరు వ్యక్తులు సొసైటీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలాగే పట్టాభూమి లేకున్నా రుణాలు ఇవ్వాలని ఒత్తిడి తీసుకురావడం జరిగింది.దీంతో రుణాలు ఇవ్వలేదని నేపథ్యంలో మాపై కక్షపూరితంగా డిసిఓకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సొసైటీలో ఎలాంటి అవకతవకలు జరిగిన పూర్తి బాధ్యతలు వహిస్తానని సొసైటీ చైర్మన్ బాపురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కిష్టారెడ్డి,బండారి ఎర్ర ఎల్లయ్య,అబ్దుల్ అజీజ్, శ్రీధర్ రెడ్డి,బజార్ స్వామి గౌడ్,దుర్గయ్య శ్రీనివాస్ గౌడ్,నాయకులు చల్మేటి నాగరాజు నాయిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

సొసైటీ చైర్మన్ బాజ చంద్రం..



**నిజాంపేట,నవంబర్27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్, చల్మెడ, నగరం, నందిగామ గ్రామాల్లో రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సొసైటీ ఛైర్మన్ భాజచంద్రం గురువారం సందర్శించారు.వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేటప్పుడు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని,ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ జ్యోతి,వెంకటస్వామి గౌడ్,లింగం గౌడ్,ఎల్లం యాదవ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ధర్మకాంట ప్రారంభం..



**నిజాంపేట,నవంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం శివరైస్ ఇండస్ట్రీ వారి ఆధ్వర్యంలో నూతన ధర్మకాంటను సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,శివఇండస్ట్రీస్ యజమాని చెర్విరాల శోభ కృష్ణమూర్తి,ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల కేంద్రంలో ధర్మకంట నిర్మించుకోవడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.మండలాభివృద్ధికి ఇలాంటి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అబ్దుల్ అజీజ్, కిష్టారెడ్డి,స్వామిగౌడ్, దుర్గయ్య,చల్మేటినాగరాజు, మోహన్ రెడ్డి,మావురంరాజు,పంపరి నగేష్ శివకుమార్,బండారి తిరుమల్,స్వామి, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్టూడియోలో రిస్క్ సినిమా యూనిట్ తో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం తన జన్మదినోత్సవాన్ని అన్నపూర్ణ స్టూడియోస్‌లో రిస్క్ సినిమా యూనిట్‌తో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో సందీప్ అశ్వ, దర్శకుడు గంటాడి కృష్ణ,లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్ గుర్రం నర్సిములు సునితా రెడ్డి,లు పాల్గొని బిఎల్ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సాధన ఇన్స్టిట్యూట్ లో సీనియర్ బీఆర్ఎస్ నేత గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం సాధన ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటలెక్చువల్లీ ఛాలెంజ్ ఇన్స్టిట్యూట్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పిల్లల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంగా డాన్సులు వేస్తూ,పాటలు పాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.ప్రజాసేవే దైవ సేవగా నమ్మే బిఎల్ఆర్ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు శ్రేయోభిలాషులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రామంతపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క తొలగించిన అధికారులు



**ఉప్పల్,నవంబర్ 27(సూర్యరేఖ)** రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క సమస్యపై పాలక మండలి సమావేశంలో లేవనెత్తిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వినతి మేరకు అధికారులు చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్,ఎంట మాలజీ అధికారి మాధవరెడ్డి,నరేష్రెడ్డి,పాగింగ్ ఇంచార్జ్ మహేందర్ తదితరులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్పొరేటర్ మాట్లాడుతూ...చిన్న చెరువులో గుర్రపు డెక్క కారణంగా చెరువు పూర్తిగా కలుషితం అయ్యిందని, దీంతో స్పందించి అధికారులకు విన్నవించినట్లు తెలిపారు చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు పూర్తి చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ముత్తినేని జగదీష్ బండారు వెంకటరావు,వెంపటి శ్రీనివాస్, వేముల వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## సత్తుపల్లి మండలంలో పలు పరామర్శల కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఖమ్మం,నవంబర్27(సూర్యరేఖ)**సత్తుపల్లి మండలం కిష్టపురం గ్రామంలో ఇటీవల మరణించిన కీ " శే "లు ఆరెపల్లి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి . ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం,గ్రామ కాంగ్రెస్ నాయకులు,ధరావత్ వెంకట్, కార్యకర్తలు, మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉప్పల్ ఓల్డ్ విలేజిలో రూ.12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులు చేపడుతున్నాం





అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్
ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కుమ్మరి బస్తీలో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను డి.ఈ.వినీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్,తో కలిసి పరిశీలించారు. ప్రత్యేకంగా ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో రూ.12 కోట్లతో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్,ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి మాశెట్టి రాఘవేంద్ర, మినంపల్లి ఆండాలు పొట్లూరి రమేష్,గుమ్మడేల్లి రాజేందర్, కన్నమైన నరేష్ ముదిరాజ్ గుమ్మడేల్లి కిషోర్ కుమ్మరిసాయి పొట్లూరి నవీన్,పొట్లూరి లింగం తీగగిరి,శ్రీకాంత్, బాలు సాయి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,నవంబర్27(సూర్యరేఖ)** మాచారెడ్డి మండలం సోమవార్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించకుండా శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.తరువాత పదవ తరగతి క్లాస్‌రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపిన కలెక్టర్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని,టీచర్లు అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వారికి నోట్‌బుక్స్ ను స్వయంగా విద్యార్థులకు అందించి,పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.తదుపరి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటి.?ఎందుకు ఇష్టం.?అని అడిగి విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు.ఆ సబ్జెక్ట్ గురించి విద్యార్థుల మాటల్లో వచ్చిన వివరాలను విని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అధ్యయన ఆసక్తిని అభినందించి ప్రతీ విద్యార్థికి నోట్‌బుక్స్ ను స్వయంగా అందజేశారు. మెనూ ప్రకారం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని ఫలితాలు మెరుగుపడేల కృషి చేయాలని తెలిపారు. తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తహసిల్దార్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ సన్నాహాలు







**బెల్లంపల్లి,నవంబర్27(సూర్యరేఖ)** బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మనీ రామ్ సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవ దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలకు తమ కేడర్‌ను పోటీకి నిలబెట్టాలని కమిటీ నిర్ణయించింది.పార్టీ ఆశయాలను నమ్మి ఇప్పటికీ నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలు అభ్యర్థులను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పోటీ చేసే స్థానాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈటి.మనిరాంసింగ్,రామ టెంపుల్ హరిబాబు, గోమాస వెంకటేష్,బొల్లు మల్లయ్య ఆర్.వెంకటి పటేల్ సుధాకర్ ఎస్.కె.అస్గర్ భాష,మాదాసి గోపాల్,పుల్లూరి పోశం,బి. సత్యనారాయణ,దుర్గం భూషణ్,జెట్టి దుర్గయ్య ఎం. రాజయ్య, ఆర్.గంగాధర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద కార్యక్రమానికి రూ.1,01,118 విరాళం అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ జి సి ఆర్.



కామారెడ్డి,నవంబర్ 27(సూర్యరేఖ) కామారెడ్డి పట్టణంలోని 36వ మండల పూజ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అయ్యప్పఆలయంలో స్వాములు బిక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మహా కుంభాభిషేక విశేష అన్న ప్రసాద ధాతగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అక్షరాల రూ.1,01,118లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్,పేపర్ శ్రీనివాస్, మానస రాజేందర్,ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు భూమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్ సాయి బాబా సలీం గడ్డమీది మహేష్ మామిళ్ళ రమేష్,తదితరులు పాల్గొన్నారు

## పార్టీలో గుర్తింపు లేదని,కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** మక్తల్ నియోజకవర్గం,నర్వమండలం-నర్వగ్రామం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వావిళ్ల వెంకటేశ్వర రెడ్డి గత15 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన పార్టీలో గుర్తింపు లేదని,గురువారం ఆయన సొంత నిర్ణయంతో పార్టీకి రాజీనామా చేసినట్లు సమాచారం.అలాగే యువజన కాంగ్రెస్ పార్టీ ముక్తల్ నియోజకవర్గ కార్యదర్శి పాతర్చేడ్ గ్రామం రామన్ గౌడ్ గతకొన్నిసంవత్సరాలుగా పార్టీకొరకు పని చేశారు.కానీ పార్టీలోతగిన గుర్తింపులేదని ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్నామని తమ ఆవేదన వ్యక్తంచేశారు.పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి టౌన్ అధ్యక్ష పదవికి,నియోజకవర్గ యువజన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టు వీరిరువురు జిల్లా అధ్యక్షుల వారికి గురువారం రాజీనామా లేక సమర్పించారు.

## రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి..

**బీసీ జాగృతిసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్..**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** అంబేద్కర్ భవన్ లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని 17 శాతం కేటాయించి బీసీలను దగా చేశారని అందువలన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారని వెంకటేష్ యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేరుతో పోటీ చేసే అభ్యర్థులు బీసీలుఅయిన సరే,ఓడించాలని కోరారు,బీసీలను నమ్మించిమోసం చేస్తున్న పార్టీలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ రాజ్,ప్రవీణ్,కుమార్ నరేష్,కృష్ణ,హనుమంత్,అశోక్ సాయితేజ రామకృష్ణ నవీన్ రామ్ బాలు, రాజేందర్,రాఘవేందర్,పరశురామ్,తదితరులు పాల్గొన్నారు.


## టిఈ-పోల్ మొబైల్ యాప్,ను ప్రతి ఓటరు డౌన్‌లోడ్ చేసుకొనివి నియోగించుకోవాలి..



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీఈ-పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లేస్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈటిఈ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు,ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని ఆయన పేర్కొన్నారు.ప్రతిఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోఓటరు అవగాహన ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కువినియాగించుకోవాలని అన్నారు.ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు.గూగుల్ ప్లే స్టోర్ లింక్: ప్రతి ఒక్కరూ ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్ లో ప్రక్రియలో పాల్గొనాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# 29న దీక్ష దివస్ జయప్రదం చేదాం






## పార్టీ శ్రేణులకు శేఖర్ రెడ్డి పిలుపు

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్27(సూర్యరేఖ)** కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు కెసిఆర్ రాజకీయ వ్యవస్థలను ఏకతాటిపైకి తెచ్చి చేసిన దీక్షాదివస్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని భారత రాష్ట్రసమితి కార్వాన్ నియోజకవర్గం హడహక్ కమిటీ సభ్యులు,కార్వాన్ నియోజకవర్గం 3మెన్ కమిటీ సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కడెంగారి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.29న దీక్షాదివస్ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ముఖ్యనాయకులతో తెలంగాణ భవనంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో శేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...శనివారం జరగబోయే దీక్ష దివస్ ను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం కడెంగారి శేఖర్ రెడ్డి నాయకులతో కలసి దీక్షాదివస్ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ సీనియర్ నాయకులు యాద శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ సాగర్,నరహరి చారి,సి.బాబు,మంగి కిషోర్ కుమార్,వెంకటరెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది






**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నివారించి బాల్యవివాహ్ రహిత జిల్లగ నారాయణపేటను మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపుకలెక్టర్ సంచిత్ గంగ్వర్అన్నారు.గురువారం మహిళాభివృద్ధి శిశుసం క్షేమశాఖ-జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు...జిల్లాలో ప్రతి ఏటా 50నుంచి60 దాకా బాల్యవివాహాలను మహిళా శిశుసంక్షేమశాఖ నేతృత్వంలో అరికట్టడం జరుగుతోందని తెలిపారు.ఇంకా పూర్తి స్థాయిలో వాటిని నివారించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు.బాలికలు తమస్నేహితురాలలో తల్లిదండ్రుల ఒత్తిడితో ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని,అలాగే చుట్టు పక్కన పరిసరాలలో,లేదా ఎవరైనా తెలిసిన వాళ్లలో అలాంటి వివాహం జరుగుతున్నా సమాచారం ఇవ్వాలని,అలా సమాచారం ఇచ్చిన వారి వివరాటఃలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని,ఎవరూ భయపడవద్దని అదనపు కలెక్టర్ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.సతీ సహగమనం లాంటి సామాజికరుగ్మతను నిర్మూలించినట్లుగానే జిల్లాలో బాల్య వివాహాలను సంపూర్ణంగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు,ఆశాఖ సిబ్బంది,వివిధ పాఠశాలల విద్యార్థినులతో అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్యనారాయణచౌరస్తా మీదుగా మినీస్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్,డిపిఆర్ఓ రషీద్, డిసిపివో కరిష్మా,సీనియర్ అసిస్టెంట్ విద్యాప్రకాష్ ఈఓశ్రీలత,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నరసింహులు,సఖి కేంద్ర అడ్మిన్ క్రాంతిరేఖ,జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు ఎఫ్ఆర్వో సాయి,మహిళా శిశుసంక్షేమశాఖ సిబ్బంది లక్ష్మీకాంత్,వెంకట్,గణేష్, నరేష్,సూపర్ వైజర్లు,కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భారీ కేకుతో పెద్ద ఎత్తున చిలుకానగర్ డివిజన్ నుండి ర్యాలీగా బయలుదేరి మల్లాపూర్ వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బాణా సంచన కాల్చి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని చాలువాతో సత్కరించి భారీ కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆభగవంతుని ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిలుకానగర్ డివిజన్ నాయకులు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)** శ్రీనివాసపురంలోని శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీమాత గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం లో శ్రీసోమ నాధేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు శ్రీనివాస్ చారి,ఎల్లాచారి,కోదండ రామాలయం టెంపుల్ డైరెక్టర్,ధ్వజస్తంభ ప్రతిష్టదాత కొండ నాగరాజు, సంపత్,రాజేష్ దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు.

## 29న జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం..

**గుండా సంతోష్ నేత,నక్క మల్లేశం..**



**కామారెడ్డి,నవంబర్27 (సూర్య రేఖ)** ఈనెల 29న హైదరాబాదులో జనసేన పార్టీ విస్తృత సమావేశం జరుగుతుందని జనసేన నాయకుడు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ గుండా సంతోష్ నేత,పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు కావున ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన కార్యకర్తలు వీర మహిళలు జనసేన నాయకులు అధిక సంఖ్యలో హాజరు హాజరుకావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశం ముఖ్యఅంశం స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ సమావేశానికి వచ్చేవారు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనసేన నాయకుడు గుండా సంతోష్ నేతను సంప్రదించాలని సంతోష్ ఫోన్ నెంబర్.6281900644,నక్క మల్లేశం ఫోన్ నెంబర్ 8008712633కి సంప్రదించాలని వారు కోరారు.

## గీతన్న లారణభేరిని జయప్రదం చేయండి..

**వెంకట్ గౌడ్.**



**కామారెడ్డి,నవంబర్27(సూర్యరేఖ)** కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలో జరిగే గీతన్న రణభేరి బహిరంగ సభను జిల్లాలోని గౌడ గీతకార్మిక సోదరులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...ఈ మహాసభలతో గీతా కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించదామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్.సాయిగౌడ్.తో పాటు గీత కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు

## పేరువంచ గ్రామ సర్పంచ్ బరిలో కొండపల్లి వాసు

**త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో**

**ఖమ్మం,నవంబర్27(సూర్యరేఖ)** కల్లూరు మండలం,పేరువంచ గ్రామ పంచాయతీలో రాజకీయం రసవత్తరంగా మారింది.సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఖమ్మం జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ కొండపల్లి వాసు బరిలో దిగనున్నారు. ఇప్పటికే ఆయన అనుచరులు కార్యాచరణ ప్రారంభించారు.మొదటి నుండి రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో పార్టీలకు అతీతంగా గ్రామస్థులు కొండపల్లి వాసుకు మద్దతుగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

**-సర్ధార్ జలగం వెంగళరావుతో రాజకీయ ప్రస్థానం..**



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత సర్ధార్ జలగం వెంగళరావుతో కొండపల్లి జోగారావు రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.చివరి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జలగం కుటుంబానికి వీర విధేయులుగా రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. పేరువంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కొండపల్లి జోగారావు రెండు దశబ్దాల కాలంగా పని చేశారు. అనంతరం ఆయన కుమారులు కొండపల్లి రాధకృష్ణ, కొండపల్లి వాసులు జలగం వెంగళరావు తరువాత ఆయన కుమారులు జలగం ప్రసాదరావు,జలగం వెంకటరావు వెంటనడిచారు.అనంతరం జలగం వెంకటరావుతో పాటు నాటి టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.2013 సం.లో తన అనుచరుడు మట్టెల రమేష్,తరువాత వాసుతల్లి 2014 సంలో కొండపల్లి ఇందిరమ్మను స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి కాంగ్రెస్,తెరాస అభ్యర్థులపై గెలుపొందారు. 2019 సంలో కొండపల్లి వాసు కూడా ఆనాటి తెరాస, కాంగ్రెస్ అభ్యర్థులపై స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాఘుమయి గెలుపుకు కృషి చేశారు.

# దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతంపై సన్నాహక సమావేశం






**ఈ నెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలి..**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** ఈ నెల29వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే (దీక్షా దివాస్)కార్యక్రమం విజయవంతం చేయడానికి నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. నవంబర్ 29వ తేదీన దీక్షాదివాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీపదాదికారులు ముఖ్యనాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు





**అభివృద్ధి ప్రదాతకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ప్రజానీకం**

**ఉప్పల్,నవంబర్27(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మల్లాపూర్ లోని విఎన్ ఆర్ గార్డెన్ హాల్- 1లో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ అసోసియేషన్ సభ్యులు,వివిధ పార్టీల నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మహిళలు యువత పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలి

**నారాయణపేటజిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎ.సీతాలక్ష్మి**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్27 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పరిశీలకురాలికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కొత్తపల్లిమండలం నిడ్జింత,మద్దూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు.నామినేషన్లు దాఖలుచేసే క్రమంలో కావలసిన ధృవపత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు.నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్ ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# పోలీసుల పేరుతో బెదిరింపులకు పాల్పడిన నిందితుల అరెస్టు




**కామారెడ్డి,నవంబర్27(సూర్యరేఖ)**దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులమని చెప్పి బెదిరించి బలవంతంగా ఫిర్యాదుదారుల వద్ద నుండి రూ.1800 నగదు ఒక మొబైల్ ఫోను దోచుకున్న ఘటనలు ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా,మరొకరు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి ఎల్లమ్మ దేవాలయం వద్ద ఒక వ్యక్తి నుండి 1800 నగదు ఒక మొబైల్ ఫోన్ను పోలీసులమని చెప్పి బెదిరించి బలవంతంగా లాక్కున్నట్లు తెలిపారు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో సారంపల్లి ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తెల్లరంగు క్రేటకారు టీఎస్1500ను పోలీసులు ఆపగా మండల కేంద్రమైన రాజంపేటకు చెందిన డ్రైవర్ అయిన జింక భాస్కర్ పారిపోవడానికి ఎత్నించినప్పటికీ జింఖా భాస్కర్ లక్ష్మణులను పట్టుకున్నట్లు తెలిపారు.వీరిని విచారించగా జింక భాస్కర్ తన స్నేహితులు నవీన్ గౌడ్ లక్ష్మణ్,తో కలిసి ఈచర్యకు పాల్పడినట్లు తెలిపారు.ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు

## నేడు జాగృతి అధ్యక్షురాలు కవిత

**మేధావులతో సమాలోచన ప్రజలతో మమేకం**

**కామారెడ్డి,నవంబర్27(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మేధావులతో సమాలోచన ప్రజలతో మమేకం అవుతున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా కార్యదర్శి భాజా లలిత ఒక ప్రకటనలో తెలిపారు. కావున జాగృతి కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని శుక్రవారం సభను విజయవంతం చేయాలని బాజా లలిత తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు జిల్లా కేంద్రం మొత్తంలో పెద్ద ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## పంచాయతీ ఎన్నికల నిఘాకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు


**ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,నవంబర్27(సూర్యరేఖ)** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా,నిస్పాక్షికంగా కొనసాగించే లక్ష్యంతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటించారు.ఎన్నికల సమయంలో చోటుచేసుకునే ఏవైనా అవాంఛనీయ పరిణామాలను అదుపు చేసేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఉందని తెలిపారు. ఎన్నికల ప్రభావానికి గురిచేసే నగదు,మద్యం,కానుకల పంపిణీ,అక్రమ రవాణా,ఓటర్లపై ప్రభావం చూపే చర్యలపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఈ రకమైన చర్యలు ఎవరైనా గమనించిన వెంటనే వెంటనే సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదులు,సమాచారం కోసం జిల్లా ప్రజలు 08736-250501 నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు.ప్రజల సహకారంతో ఎన్నికలు శాంతియుతంగా,నిస్పాక్షికంగా జరిగేలా పూర్తి ఏర్పాట్లు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రైతుల ఖాతాలలో వరిధాన్యం నగదు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**



**మంచిర్యాల,నవంబర్27(సూర్యరేఖ)** జిల్లాలో 2025-26 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీగా యాపిల్!



ప్రపంచంలోనే అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీగా, దశాబ్దకాలంలో తొలిసారిగా యాపిల్ తన అగ్రస్థానాన్ని తిరిగి పొందనుంది. ఐఫోన్ 17 విక్రయాలు బలంగా నమోదవుతుండడం ఇందుకు నేపథ్యం. ఈ ఏడాదే శాంసంగ్‌ను అధిగమించి యాపిల్ నంబర్.1కు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డాలరు క్షీణత, వాణిజ్య ఉద్రిక్తతలు శాంతించడం వల్ల యాపిల్ విక్రయాలు మరింత పెరుగుతాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ అంటోంది. సెప్టెంబరులో వచ్చిన ఐఫోన్ 17 మోడళ్లకు అమెరికాలోనే కాక, చైనా, భారత్‌ల్లోనూ మంచి ఆదరణ దక్కుతోంది. ప్రజలు పాత మోడళ్ల నుంచి అప్‌గ్రేడ్ కావడానికి ఇష్టపడుతున్నందున, అమెరికా-చైనా మార్కెట్లలో రెండంకెల వార్షిక విక్రయాల వృద్ధిని యాపిల్ సాధించనుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2025లో ఐఫోన్ అమ్మకాలు 10%, శాంసంగ్ విక్రయాలు 4.6% వృద్ధి చెందొచ్చని మార్కెట్ పరిశోధనా సంస్థ కౌంటర్‌పాయింట్ అంచనా వేస్తోంది. మొత్తం మీద స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఈ ఏడాది 3.3% వృద్ధి చెందనుండగా.. యాపిల్ 19.4% మార్కెట్ వాటా పొందనుంది. అందువల్లే 2011 తర్వాత స్మార్ట్‌ఫోన్ విపణిలో అగ్రస్థానాన్ని పొందనుంది.

సూర్య

శుక్రవారం 28 నవంబర్ 2025

# సర్పంచ్ ఎన్నికలకు ప్రచార శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**ఖమ్మం,నవంబర్(సూర్యరేఖ)** పెనుబల్లి మండలం,రామచంద్రపురం గ్రామం సర్పంచ్ అభ్యర్థి కరీముల్లా సతీమణి షేక్ రిజ్వానాని కాంగ్రెస్ పార్టీ రామచంద్రపురం సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు అందరి ఆమోదంతో సత్తుపల్లి ఎమ్మెల్యే ప్రకటించారు. రామచంద్రపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు తెలియజేసారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి, మంత్రివర్యులు తుమ్మల పొంగులేటి శ్రీనన్నలకు, ఇతర మంత్రులకు ధన్య వాదములు తెలిపారు. రామచంద్రపురం గ్రామం నుండి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు ఏఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు చీకటి రామారావు చిన్న స్వామి, కరీముల్లా షేక్ రామచంద్రపురం,ఎరుగట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిషేధిత గుట్కా విక్రయాలు

**కామారెడ్డి,నవంబర్27(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారు.పరుగు రాష్ట్రమైన కర్ణాటక మహారాష్ట్ర నుండి పెద్ద మొత్తంలో తెచ్చి కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి పట్టణాలకు గ్రామాలకు సప్లై చేస్తున్నారు.అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.ఈ గుట్కాకు అలవాటు పడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.రాష్ట్రంలో ముక్కామకాలు నిషేధం ఉన్న కానీ బహిరంగంగానే ఎక్కడైనా గుట్కాప్యాకెట్లు దొరుకుతున్నాయి.కడప టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేస్తూ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్న అమ్మకాలు మాత్రం జిల్లాలో సాగుతున్నాయి.పోలీసులు ఎక్సైజ్ అధికారులు గంజాయి పైనే దృష్టి పెట్టడంతో గుట్కా అమ్మకాలపై నియంత్రణ లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో టాస్క్ ఫోర్స్ అధికారులు లక్షల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్టు చేసినా సంఘటనలు ఉన్నాయి. నామమాత్రపు నిగతోనే గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలు



వినిపిస్తున్నాయి.పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే గుట్కా మహమ్మరిన బారిన పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు.మరోవైపు వ్యాపారులు అధిక ధరలతో సొమ్ము చేసుకుంటున్నారు.కామారెడ్డి జిల్లాలో గుట్కా ప్యాకెట్లకు కొత్త పేర్లు పెట్టి అమ్ముతున్నారు.గోవా సాగర్ ఆర్ఆర్ వంటి గుట్కా ప్యాకెట్లకు వేరే పేర్లు పెట్టి అమ్ముతున్నారు.ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు ఉండే గుట్కా ప్యాకెట్లు 15 రూపాయలు నుండి 20 రూపాయల వరకు అమ్ముతున్నారు.కొన్నిచోట్ల ఒక్క పేర్లతోనే అమ్మకాలు సాగిస్తున్నారు.మహారాష్ట్ర నుంచి రైలు మార్గాన కామారెడ్డి జిల్లాకు గుట్కా రవాణా జరుగుతుంది.నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎంఐఎం కార్పొరేటర్ కనుసన్నల్లో ఈ



దందా జరుగుతుందని సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ కామ్రేడ్ సిర్క మల్ల యాదయ్య మృతి బాధకరం

రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు

**రాజేంద్రనగర్,నవంబర్27(సూర్యరేఖ):** భారత కమ్యూనిస్టు పార్టీ రాజేంద్రనగర్ శాఖ మాజీ కార్యదర్శి,సీనియర్ కామ్రేడ్ సిర్క మల్ల యాదయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటని రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు.గురువారం ఆయన అకాల మరణవార్త విని హుటాహుటిన ఆయన నివాసానికి చేరుకొని నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ శాఖ మాజీ కార్యదర్శి సీనియర్ కామ్రేడ్ సిర్క మల్ల యాదయ్య అకాల మరణం బాధకరమన్నారు.ఆయన నిరంతరం ప్రజల కోసం పని చేశారన్నారు. ఆయన రాజేంద్రనగర్ శాఖ కార్యదర్శిగా మూడుసార్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారన్నారు. రాజేంద్రనగర్ మండల కార్యదర్శిగా అప్పుడు



పుస్తకాల నర్సింగ్ రావు పనిచేసినప్పుడు యాదయ్య రాజేంద్రనగర్ శాఖ కార్యదర్శిగా ఉన్నప్పుడు భూపోరాటంలో భాగంగా రాజేంద్రనగర్ లోని భగత్ సింగ్ నగర్ కాలనీ ఏర్పాటుచేసి బీదవాళ్లకు పట్టాలు ఇప్పించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి రాజేంద్రనగర్ మండల కార్యాలయం కార్యదర్శి జి.సత్యం,బండి నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి తదితరులు



పాల్గొన్నారు.

## బీజేపీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ..

పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్



**రాజేంద్రనగర్,నవంబర్27(సూర్యరేఖ):** రాజేంద్రనగర్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ శ్రమించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లిలో నూతన భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నామన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి పార్టీ చొరవతో పని చేస్తుందన్నారు.అన్ని సమస్యల పరిష్కారానికి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్,ఎన్.మల్లారెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య,అంజన్ కుమార్,మల్లేష్ యాదవ్,బొక్క బాల్ రెడ్డి,సోల్కర్ రెడ్డి,వనిత రెడ్డి,కృష్ణవేణి,బాబురావు,హరికిషన్,షాబాద్ విజయ్ రాజశేఖర్ రెడ్డి,వెంకటేష్,జగన్,మల్లేష్ చారి సురేందర్ పద్మావతి విజయ్ యాదవ్ అంబిక,రాకేష్ గౌడ్, యాదయ్య వేణుగోపాల్ తిరుమలేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అవినీతి నచ్చకే కాంగ్రెస్ పార్టీకి పట్టం

మంత్రి వివేక్ వెంకటస్వామి





**మందమర్రి,నవంబర్27(సూర్యరేఖ)** అధికార అహంకారంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో నిండా మునిగిపోయిందని,ఆ అవినీతిని గుర్తించిన ప్రజలు 2023లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని బి1 కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి బిఆర్ఎస్ పాలన,ఇటీవల జరిగిన ఎన్నికలు,జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై పలు ముఖ్య వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల మెజారిటీతో గెలవడం ఎవ్వరూ ఊహించనిదని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోయిందని విమర్శించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా హైప్ కోసం,సర్వేల కోసం "20 వేల కోట్లు ఖర్చు చేశారని" ఆరోపించారు."2023లో ప్రజలు బిఆర్ఎస్‌ను బుద్ధి చెప్తూ ఘోర ఓటమి చవిచూసేలా చేశారని గ్రాడ్యుయేట్,కాంటోమెంట్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పరిస్థితి దారుణమని కేటీఆర్ లీడర్‌షిప్ పూర్తిగా ఫ్లాప్" అని మంత్రి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందజేస్తోందని చెప్పారు.10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం,ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని,కానీ తమ ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతుందనీ,దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నామని వివరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం ఖాయమని, మంచి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇటీవల డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథరెడ్డిని మంత్రి వివేక్ ఘనంగా సన్మానించారు.నాయకత్వ మార్పు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్27(సూర్యరేఖ)**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్యతో కలిసి జిల్లా గ్రామీణ అభివృద్ధి పౌరసరఫరాలు వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల అధికారులు మెప్మా అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమం లో జిల్లాలో గ్రామీణ అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఐకెపి డిసిఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు





కేంద్రాల ద్వారా చేపట్టిన 2025-26 వానకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,నీడ మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు తూకం యంత్రాలు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలని సమకూర్చాలని తెలిపారు.రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం,రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని మద్దతు ధర ప్రకారం సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలని,ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా సహకార అధికారి జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్ మెప్మా పిడి,డిసిఎంఎస్ మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి





మాక్ డ్రిల్ లో జిల్లా ఫైర్ ఆఫీసర్ మురళీ మనోహర్ రెడ్డి

**రాజేంద్రనగర్,నవంబర్27(సూర్యరేఖ):** అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి మురళి మనోహర్ రెడ్డి వెల్లడించారు.బహుళ అంతస్తుల భవనాలలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలలో అవగాహన కల్పించడానికి విస్తృతంగా మాకు డ్రిల్ లను నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ మేరకు గురువారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్లో అగ్నిమాపక శాఖ పెద్ద ఎత్తున మాక్ అగ్నిమాపక శాఖ పెద్ద ఎత్తున మాక్ డ్రిల్ ను నిర్వహించారు.ఈ డ్రిల్లో వంటింట్లో అగ్ని ప్రమాదం నుంచి మొదలుకొని అపార్ట్మెంట్లో అన్ని కోణాలలో జరిగే ప్రమాదాలపై ఫైర్ ఫైటర్లు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు.మహిళలు స్థానికులు ఈ మార్క్ డ్రిల్ లో ప్రతి సంఖ్యలో పాల్గొని ప్రమాదాల నివారణ జాగ్రత్తలను ప్రాక్టికల్ గా తెలుసుకున్నారు. చిన్నచిన్న అగ్ని ప్రమాదాలను వెంటనే నివారించడానికి ప్రజలలో ముఖ్యంగా మహిళల్లో అవగాహన అత్యవసరమని గుర్తించి మాక్ డ్రిల్లను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా లీడింగ్ ఫైట్ ఫైటర్లు జే.రాము,ఇతర సిబ్బంది దామోదర్ రెడ్డి,రమేష్,వెంకట్,గోపాల్ తదితరులు ప్రాక్టికల్ గా వివరించిన తీరు చాలా బాగుందని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ వాసులు,స్థానికులు ప్రశంసించారు.అనంతరం వారిని సన్మానించారు

# ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

పవన్ పాయింట్ ప్రెజెంటేషన్ లో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**ఖైరతాబాద్,నవంబర్27(సూర్యరేఖ) :** ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు.ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో వాటర్ ఆడిట్ పై ట్రాన్స్‌మిషన్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పూణేకు చెందిన కంపెనీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.వాటర్ వర్క్స్ సంస్థలు సరఫరా చేస్తున్న నీటిలో కొంతమేరకు వరకు నాన్ రెవెన్యూ వాటర్ గా లెక్కలోకి రాకుండా పోతుందని,ఇలా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టేందుకు ఆ సంస్థ డీపీఆర్ రూపొందించిందని ఆ సంస్థ ప్రతినిధులు అన్నారు.ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టడంతో పాటు ఆ నీటిని రెవెన్యూగా మార్చవచ్చని తెలిపారు.అలాగే నీటి ఆడిటింగ్ చేయవచ్చు అని చెప్పారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ..జలమండలిలో వాటర్ ఆడిట్ ను ప్రారంభించామని,రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి,చివరి



వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తాయని అన్నారు.దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వెసుబాటు ఉంటుందని ఎండీ వివరించారు.నీటి సరఫరా వ్యవస్థలో జరిగే నష్టాలను తగ్గించడం పర్యవేక్షించడం నియంత్రించడం అలాగే నీటి నాణ్యత,అన్ని ప్రాంతాలకు సమతుల్యంతో నీటి పంపిణీని సోర్స్ నుంచి చివరి వినియోగదారుని వద్ద రియల్ టైమ్ ఆధారంగా రా-వాటర్ పంపింగ్ స్టేషన్ లు,నీటి శుద్ధి కేంద్రాలు,శుద్ధి చేసిన నీటి సరఫరా వాటర్ పంపింగ్ స్టేషన్ లు,ట్రాన్స్‌మిషన్ లైన్లు డిస్ట్రిబ్యూషన్ లైన్లు,రిజర్వాయర్ల పర్యవేక్షించడానికి రూపొందించిన ఈ టెక్నాలజీని ఇప్పటికే ఉన్న స్కాడా ఇంటిగ్రేషన్ చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యనం చేయమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ సుదర్శన్,సీజీఎంలు బ్రిజేష్,కిరణ్ కుమార్, జిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చేరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడి కూలీ మృతి..




**రామయంపేట,నవంబర్27(సూర్య రేఖ)** స్నానం కోసం వెళ్లి చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రామాయంపేటలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం భగీర్తిపల్లి గ్రామానికి చెందిన తన తండ్రి ఈ నెల 24న ఉదయం 6 గంటలకు కోటిడి గట్టయ్య (59) సంవత్సరాలు వృత్తిరీత్యా కూలీ పని కోసం రామాయంపేటకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదు వచ్చిందని తెలిపారు.అతని ఫోన్ నంబర్ స్విచ్ ఆఫ్ అయిందని,అతను తన తండ్రి బంధువుల కోసం,చుట్టుపక్కల ప్రాంతాల కోసం వెతికాడు.కానీ ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు.ఈ నెల 27న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో రామాయంపేట పట్టణంలోని కొచ్చేరువు వద్ద ఒక మృతదేహం లభ్యమైందని న్యూస్ లో గమనించిన ఆయన ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కొచ్చేరువు వద్దకు వెళ్లి నీటిపై ఒక మృతదేహాన్ని చూసి తన తండ్రి కుడిచేతిపై ఉన్న వెండి కడెంను చూపించి తన తండ్రిగా గుర్తించారని తెలిపారు.పని ముగించుకొన్న తర్వాత తాను స్నానం చేయడానికి కొచ్చేరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయాడని పేర్కొన్నారు.మృతుని కుమారుడు కోటిడి అనిల్ బిక్కనూరు పోలీస్ స్టేషన్ లో పిటీషన్ దాఖలు చేశారు.ఈ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## రైతన్న ముఖంలో సంతోషమే మహాకూటమి లక్ష్యం..

రైతన్న మీ కోసం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్.




**బల్లికురవ,నవంబర్27 (సూర్యరేఖ)** బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ప్రసంగించారు... రైతుల ముఖంలో ఆనందం నింపడానికి మహాకూటమి ప్రభుత్వం లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.రైతు సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రధాన అంశమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్నదాత సుఖీభవ అర్హులైన ప్రతి రైతుకు వారి ఖాతాలో డబ్బులు జమ అయినాయని తెలిపారు. గతంలో అగ్రహారం భూములకు 8000 మంది రైతులకు రైతు భరోసా డబ్బులు పడేయని,ఇప్పుడు మహాకూటమి ప్రభుత్వంలో పదివేల మందికి లబ్ధిదారులకు అమలు చేశామని తెలిపారు. అగ్రహారం రైతులు మంత్రి రవికుమార్ దృష్టికి రైతు భరోసా అందలేదని ఆయన దృష్టికి తీసుకుపోగా స్పందించిన మంత్రి వ్యవసాయ అధికారులు అడగగా కొంతమంది రైతులకు ఈ కేవైసీ చేయించకపోవడం వలన ఆగిపోయాయని చెప్పగా వెంటనే అర్హులైన రైతులకు ఈ కేవైసీ చేయించే బాధ్యత తీసుకొని ఇంకా ఎవరైనా అన్నదాత సుఖీభవకు అర్హులైన రైతులకు ప్రతి గ్రామంలో సర్వే చేసి నివేదిక అందించాలని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఈనం భూములు,అగ్రహారం భూములు సాగు దారుల పరిష్కారం మహాకూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని మంత్రి రవికుమార్ హామీ ఇచ్చారు సరైన పత్రాలు లేక ఇబ్బంది పడుతున్న వేలాది మంది రైతులకు న్యాయం చేసి వారికి పూర్తిగా భరోసా కల్పిస్తామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ ప్రకారం కేవలం పథకాల పంపిణీతో సరిపెట్టకుండా ప్రతి రైతులో నికరమైన సంతోష కనిపించేలా పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యం అని అన్నారు.అలాగే మన నియోజకవర్గంలో అన్నదాతలకు నాణ్యమైన విద్యుత్ కోతలు లేని విద్యుత్ అందించడానికి మన నియోజకవర్గంలో కొత్తగా నాలుగు విద్యుత్ సబ్స్టేషన్ లో నిర్మిస్తున్నామని తెలిపారు. మహాకూటమి ప్రభుత్వం ఏర్పడగానే పింఛను పెంచడం జరిగిందని,త్వరలో 3 లక్షల వరకు కొత్త పెన్షన్లు అందిస్తామని వివరించారు.మండలంలో ప్రజలు ఎవరైనా నూతన గృహం కట్టుకోవాలి అనుకుంటే ప్రభుత్వం 1,80,000 సహాయం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవినాయక్ ఎండిఓ కుసుమకుమారి వ్యవసాయ ఏడి సుదర్శన్ రాజు విద్యుత్ ఏఈ కెవి సుబ్బారావు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర,సంతమాగులూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి.శివయ్య,బల్లికురవ సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య,మాజీ సొసైటీ అధ్యక్షులు మల్లీనీడి గోవిందరావు,చెన్నుపల్లి మాజీ సర్పంచ్ గొట్టిపాటి శంకర్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆళ్ల చంద్రమౌళి, ముక్తేశ్వరం సోషల్ మీడియా కన్వీనర్ రావులపల్లి వంశీ యాదవ్,వివిధ హోదాలో ఉన్న అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంగ్రామంలో ఉరకలేసే యువతకు ప్రోత్సాహం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న యువతకు నామినేషన్ డిపాజిట్ భరణం**

**ఇండియన్ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్**



**మంచిర్యాల, నవంబర్ 27 (సూర్యరేఖ)** ప్రస్తుత సమాజంలో సమగ్రమైన, అర్థవంతమైన మార్పు రావాలంటే ఉరకలేసే యువ నాయకత్వం అవసరం అని భావించి,స్థానిక సంగ్రామంలో పోటీ చేస్తున్న యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహం కల్పించే దిశగా ఒక పెద్ద ప్రజాసేవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇండియన్ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్.సుస్థిరమైన సమ్మిళితమైన పారదర్శకమైన సమాజాన్ని నిర్మించడంలో యువత కీలకమని,జైపూర్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి యువ శక్తి అత్యవసరం అని భావించిన ఆయన 20 గ్రామాలు,186 వార్డులు కలిగిన చెన్నూరు నియోజకవర్గంలోని జైపూర్ మండలంలో ప్రతి గ్రామం,ప్రతి వార్డు నుండి పోటీ చేయాలనుకునే 18-35 సంవత్సరాల యువతకు నామినేషన్ సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం ఆయన వ్యక్తిగతంగా భరిస్తానని మొహమ్మద్ ఇలియాజుద్దీన్ గురువారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్పంచ్ అభ్యర్థి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రూ.1000,ఇతరులు (జనరల్) సర్పంచ్ అభ్యర్థులకు రూ.2 వేలు,అలాగే వార్డ్ మెంబర్ అభ్యర్థులకు ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రూ250,ఇతరులు (జనరల్) వార్డ్ మెంబర్ అభ్యర్థులకు రూ.500 ల మొత్తాన్ని భరిస్తానని,యువత కొత్త ఆలోచనలు కొత్త శక్తితో గ్రామాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఆయనకి దాదాపు పూర్తి 20 సర్పంచ్ అభ్యర్థులకు 186 వార్డ్ మెంబర్ అభ్యర్థులకు రూ.రెండు లక్షల వరకు ఖర్చు వస్తుందని తెలియజేశారు.గ్రామాల అభివృద్ధికి యువ నాయకత్వం కీలకమని,ఆధునిక సాంకేతికత నూతన ఆలోచనలు, స్థానిక సమస్యలపై త్వరిత పరిష్కారాలు అందించగలరని సమస్యలపై దృష్టి సారిస్తూ,సమాజ సమ్మిళితత్వాన్ని పెంపొందించేందుకు,యువత ముందుకు వస్తే గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మార్పు,పురోగతి సాధ్యమవుతుందని స్థానిక సంగ్రామంలో ఉరకలేసే యువ నాయకత్వం అవసరమని అన్నారు.భవిష్యత్తు తరాలపై బాధ్యతతో సుస్థిర అభివృద్ధి కూడిన ఆలోచన యువతలో బలంగా ఉంటుందని,యువతరం ఆలోచనలు ఆకాంక్షలు నూతన దృక్పథం సమాజంలో కొత్త శకానికి నాంది పలకాలని,ప్రతిభావంతులైన యువతతో పంచాయతీ స్థాయిలో కొత్త నాయకత్వం రావాలని,ఈ కార్యక్రమం పూర్తిగా ప్రజాసేవ కోణంలో చేస్తున్నదే కాని రాజకీయ ప్రయోజనాల కోసం కాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని యువతకు మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ఇస్తున్న ప్రోత్సాహం పట్ల పలువురు అభినందించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి సమస్యలు వివరణ..**


**పరిష్కరిస్తామని సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునికి హామీ ఇచ్చిన మాజీ మంత్రి**

**హర్షం వ్యక్తం చేసిన మహ్మద్ జహీరుద్దీన్**

**రాజేంద్రనగర్,నవంబర్27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని సులేమాన్ నగర్ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి,లను సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహ్మద్ జహీరుద్దీన్ కోరారు.ఈ మేరకు గురువారం ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సులేమాన్ నగర్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. స్థానికంగా అనేక సమస్యలు ఉన్నా వాటి పరిష్కారంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు. అధికారులకు వివరించినా,స్థానిక నాయకులకు వివరించినా వాటి పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో దిక్కుతోచని స్థితిలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విన్నవించామన్నారు.ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరికి వారే యమునా తీరే

**- సర్పంచ్ పదవి కోసం గుట్టు చప్పుడు కాకుండా సమావేశాలు...**




**కొల్చారం,నవంబర్27(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలలో ఎవరికి వారి యమునా తీరే అనే చందంగా గుట్టు చప్పుడు కాకుండా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారం.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎవరికి వారే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.గ్రామ ప్రజలను పిలిపించుకొని సమావేశాలు నిర్వహించి ఎవరైతే గ్రామ అభివృద్ధికి సహకరిస్తారు అని ప్రజలను పలకరిస్తున్నారు. ఎవరిని గెలిపించుకోవాలో ఆలోచనలో ప్రజలు ఉంటే ప్రజలను మభ్యపెట్టి వారి అవసరాల కోసం ఎలక్షన్లు వచ్చినప్పుడే ప్రజలను పలకరిస్తున్నారు తప్ప వారి అవసరం అయిపోయిన తర్వాత,ప్రజలను పలకరించిన పాపాన పోలేదని వివిధ గ్రామాల ప్రజలు వాపోయారు. ఎలక్షన్లు రాకముందు ఏంరా మల్లిగ అనే నాయకుడు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు ఏం మల్లన్న మంచిగున్నావా,చాయ్ తాగినావా తిన్నావా అని పలకనిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.ప్రజలారా ఆలోచించండి గ్రామ అభివృద్ధి చేసి నాయకున్ని ఎన్నుకొని స్థానిక ఎన్నికల్లో గెలిపించి గ్రామ సమస్యలు పట్టించుకునే నాయకున్ని గెలిపించుకుందాము అని వివిధ గ్రామాల ప్రజలు సమావేశాలు చేసుకున్నట్లు స్థానిక సమాచారం.ప్రజలను మభ్యపెట్టి నాయకున్ని విడిచిపెట్టి గ్రామ అభివృద్ధి చేసే నాయకుని గెలిపించుకోవాలని యువత ముందడుగు వేస్తున్నట్టు అర్థమవుతుంది.

## 5 ఏళ్లలో 100 కోట్లు

**హైదరాబాద్ :** తెలుగు స్టేట్స్‌లో వన్ వీక్ నుంచి టాప్ ట్రెండింగ్‌లో ఐబొమ్మ టాపిక్ నడుస్తోందీ.అరెస్ట్ అవడం, పైరసీ వెబ్‌సైట్‌ను క్లోజ్ చేయడం.. ఇదంతా ఒక వెర్షన్ మాత్రమే. మరో వెర్షన్‌పై పెద్ద డిస్కషనే జరుగుతోందిప్పుడు. ఇటు సినీ ప్రేక్షకులతోపాటు అటు సాధారణ ప్రజలూ తనవైపు చూసేలా చేసిన ఈ ఐబొమ్మ రవి హీరోనా? విలనా? అనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. ఐబొమ్మ రవిది మొదటి నుంచి క్రిమినల్ మెంటాలిటీ అని పోలీసులు తేల్చారు. పెళ్లికి ముందు నుంచే అనేక క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్టు గుర్తించారు. అమీర్‌పేట్‌లో ఉంటూ ప్రహ్లాద్ అనే తన స్నేహితుడి గుర్తింపు కార్డులను తీసుకొని అనేక నేరాలు చేసినట్లు గుర్తించారు. పెళ్లయిన తర్వాత కూడా రవి తన తీరు మార్చుకోలేదు. భార్యతో పాటు, తన కూతురిపై చేయి చేసుకునేవాడని పోలీసులు తెలిపారు. ఈ కారణాలతోనే రవికి తన భార్య విడాకులు ఇచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐబొమ్మ రవి భార్యను సైతం విచారించారు పోలీసులు. తనను చిత్రహింసలకు గురిచేసినట్లు ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు చివరి రోజు విచారణలో రవి లగ్జరీ లైఫ్ స్టైల్‌పై ఆరాతీశారు పోలీసులు. ఐబొమ్మ రవి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడినట్లు తేలింది. ప్రతీ 20 రోజులకు విదేశాలకు వెళ్లి ఎంజాయ్ చేసేవాడని గుర్తించారు. నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, అమెరికా, ఫ్రాన్స్, థాయ్‌లాండ్, దుబాయ్ దేశాలకు వెళ్లొచ్చాడు రవి. అరెస్ట్‌కు ముందు ఫ్రాన్స్ నుంచే హైదరాబాద్‌కి వచ్చినట్లు గుర్తించారు. ఇప్పటిదాకా 40 సార్లు ఫారెన్ ట్రిప్స్‌కి వెళ్లాడని.. ప్రతీచోటా లగ్జరీ హోటల్స్‌లో స్టే చేసినట్లు తేల్చారు.

## ఎవరికి వారే యమునా తీరే.....

**- సర్పంచ్ పదవి కోసం గుట్టు చప్పుడు కాకుండా సమావేశాలు...**



**కొల్చారం,నవంబర్27(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలలో ఎవరికి వారి యమునా తీరే అనే చందంగా గుట్టు చప్పుడు కాకుండా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారం.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎవరికి వారే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.గ్రామ ప్రజలను పిలిపించుకొని సమావేశాలు నిర్వహించి ఎవరైతే గ్రామ అభివృద్ధికి సహకరిస్తారు అని ప్రజలను పలకరిస్తున్నారు. ఎవరిని గెలిపించుకోవాలో ఆలోచనలో ప్రజలు ఉంటే ప్రజలను మభ్యపెట్టి వారి అవసరాల కోసం ఎలక్షన్లు వచ్చినప్పుడే ప్రజలను పలకరిస్తున్నారు తప్ప వారి అవసరం అయిపోయిన తర్వాత,ప్రజలను పలకరించిన పాపాన పోలేదని వివిధ గ్రామాల ప్రజలు వాపోయారు. ఎలక్షన్లు రాకముందు ఏంరా మల్లిగ అనే నాయకుడు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు ఏం మల్లన్న మంచిగున్నావా,చాయ్ తాగినావా,తిన్నావా అని పలకనిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.ప్రజలారా ఆలోచించండి గ్రామ అభివృద్ధి చేసి నాయకున్ని ఎన్నుకొని స్థానిక ఎన్నికల్లో గెలిపించి గ్రామ సమస్యలు పట్టించుకునే నాయకున్ని గెలిపించుకుందాము అని వివిధ గ్రామాల ప్రజలు సమావేశాలు చేసుకున్నట్లు స్థానిక సమాచారం.ప్రజలను మభ్యపెట్టి నాయకున్ని విడిచిపెట్టి గ్రామ అభివృద్ధి చేసే నాయకుని గెలిపించుకోవాలని యువత ముందడుగు వేస్తున్నట్టు అర్థమవుతుంది.

## ఎంపి వంశీ కి ప్రోటోకాల్ పాటించాలి

**పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువకుడు అతనిని ప్రోత్సహించాల్సిన నాయకులు, ఎందుకు దూరం పెడుతున్నారు. అతనిని పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ఓటు వేసి గెలిపించుకున్నారు.. మీరు దయ తలిస్తే గెలవలేదని అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ ను విస్మరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. పదేపదే ఎంపీ విషయంలో అధికారులు ప్రోటోకాల్ ను ఎందుకు విస్మరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.. ఎంపీ వంశీ కృష్ణను చిన్నచూపు చూస్తే సహించేది లేదు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. కాక వెంకట స్వామి మనువడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ మచ్చలేని నాయకుడు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న జిల్లాలోని ప్రజాప్రతినిధులు , అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఎస్టిపి ప్లాంట్ వద్దు

**మేడ్చల్ :** ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఉప్పల్ హిల్స్ ప్రాంతంలో నిర్మించాలని ఆలోచిస్తున్నటువంటి ఎస్టిపి ప్లాంట్ స్థల ఎంపికలోనే అక్రమం జరిగిందని మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కుర్మానగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మించవద్దని కాలనీవాసులతో ఆయన ర్యాలీ నిర్వహించారు. నిర్మిస్తున్న ప్లాంట్ వద్దకు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద మురికి నీరును శుద్ధి చేయాలని, చెరువు నీటిని కూడా శుద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులతో కొన్ని వందల కోట్లను హైదరాబాద్కు ఇవ్వడం జరిగింది. ఆ పథకంలో భాగంగా నల్లచెరువు క్రింద ఒక ఎస్ టి పి ఉంది. దానికి కెపాసిటీని పెంచే అవకాశం ఉన్నప్పటికీ సంబంధం లేనటువంటి మరొక ఎస్టిపిని నిర్మించి కురుమా నగర్ , ఉప్పల్ హిల్స్, లక్ష్మీ నగర్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లుగా భావిస్తూ, మరొక ఎస్ టి పి ప్లాంట్ ను తీసుకువచ్చి ఇక్కడ నిర్మించడం అంటే ఇది ఒక సాంకేతిక పరమైన తప్పిదమని అన్నారు. నేను ఒక ఇంజనీర్గా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా సరే చెరువుల, కాలువల పైన ఎస్టిపిల నిర్మాణం జరుగుతుంది. ఆ చెరువు ,కాలువలో పారే నీటి నీ శుద్ధి చేసి పంపడమే ఈ ఎస్ టి పి ల పని అన్నారు. శాంతియుతంగా కొనసాగుతున్న ధర్నా, మా అభిప్రాయాన్ని తెలియజేసే నిరసన దీనికి అందరూ సహకరించాలి. ఎక్కడినుంచో పారే నీటిని పైపుల ద్వారా ఇక్కడ తీసుకువచ్చి శుద్ధి చేయడం అంటే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. తక్షణమే ఈ ప్లాంట్ నిర్మించే స్థలాన్ని మార్చాలని కోరారు.

## ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం

**హైదరాబాద్ :** ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం చేస్తున్నారు. పొల్యూషన్ ఫ్రీ చేయడమే పాలసీ లక్ష్యం. పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేం తెచ్చింది పారదర్శకమైన పాలసీ. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి మేం తెచ్చిన పాలసీ అర్థం కాలేదు. ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకి పంపాలని డిమాండ్ ఉంది. ఇది మేం కొత్తగా తెచ్చిన పాలసీ కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు. పాలసీ మార్చేది లేదని అన్నారు. ఇండస్ట్రియల్ పాలసీ రూపకల్పనలో నేను భాగంగా ఉన్నాను. కొత్త ఇండస్ట్రియల్ పాలసీతో రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదు. విద్యుత్ లో 50 వేల కోట్ల కుంభకోణం కాదు 50 వేల రూపాయల కుంభకోణం కూడా జరగలేదని అన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం

**హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్మెంట్ కొన్నది ఎందుకు. భద్రాద్రి ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది? భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టని అన్నారు. నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి అయన నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు.

## ట్రాఫిక్ వీధుల్లో రౌడీ షీటర్లు

**హైదరాబాద్ :** నేర చరిత్ర ఉన్నవారిలో మార్పు తీసుకువచ్చి, వారిని సమాజ సేవలో భాగస్వాములను చేసేందుకు రాచకొండ పోలీసులు ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. నిరంతరం నిఘా నీడలో ఉండే రౌడీషీటర్లతో ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్నారు. వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించి, నేర ప్రవృత్తికి దూరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తొలిసారిగా 60 మంది రౌడీషీటర్లు ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్నారు. ఉప్పల్, ఎల్బీనగర్, కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కో చోట 20 మంది చొప్పున వీరిని ఎంపిక చేశారు. వీరు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.గత కొంతకాలంగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, మంచి ప్రవర్తనతో ఉంటున్న వారిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ, రౌడీషీటర్లలో మార్పు తీసుకురావడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

# రజినీకాంత్‌తో వన్స్‌మోర్.. జైలర్ 2లో మరో స్టార్ యాక్టర్!



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. తాజాగా మరో క్రేజీ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సారి మరో స్టార్ యాక్టర్ తలైవా టీంతో జాయిన్ కాబోతున్నాడట. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న మక్కళ్ సెల్వన్ విజయ్ సేతుపతి. జైలర్ 2 ప్రస్తుతం గోవాలో షూటింగ్ జరుపుకుంటుండగా.. ఈ షెడ్యూల్‌లో విజయ్ సేతుపతిపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. తలైవా, విజయ్ సేతుపతి ఇప్పటికే పేటా సినిమాలో నటించారని తెలిసిందే. ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవు తుందన్న వార్తలపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. జైలర్ 2పై అంచనాలు మాత్రం మరింత పెరిగిపోతున్నాయి. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే.





# అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్' ట్రైలర్ విడుదల

మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్ 'లాక్‌డౌన్'. ఈ సినిమాకు ఏ. ఆర్. జీవా దర్శకత్వం వహించగా.. లైకా ప్రొడక్షన్ నిర్మిస్తుంది. ఇప్పటికే అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా థియేటర్‌లలో విడుదల కాబోతుంది. తాజాగా ఈ సినిమాను డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే కరోనా మహమ్మారి వలన ఇండియాలో లాక్‌డౌన్ పడిన అనంతరం జరిగిన పరిస్థితులు ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. అనుపమ పరమేశ్వరన్ ఇందులో 'అనిత' అనే పాత్రను పోషిస్తోంది.

# యూట్యూబ్‌లో దూసుకెళ్తున్న 'బిగ్‌బాస్' ఫేం నిఖిల్ పాట


యూట్యూబ్‌లో ప్రస్తుతం ప్రైవేట్ సాంగ్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలో ఓ మెలోడీ గీతాన్ని వదిలి అందరి దృష్టిని ఆకర్షించారు. 'తేనెల వానలా' అంటూ సాగే తెలుగు రొమాంటిక్ మెలోడీ గీతాన్ని నవంబర్ 20న వదిలారు. ప్రాచి, నిఖిల్ కలిసి ఈ మెలోడీ గీతాన్ని వీక్షకులకు నచ్చేలా, మెచ్చేలా మలిచారు. ఈ పాట విజువల్‌గా అద్భుతంగా ఉండటమే కాకుండా వినసొంపుగానూ ఉండి శ్రోతల్ని మెప్పిస్తోంది. కార్వార్, గోవాలోని అద్భుతమైన ప్రకృతి అందాల నడుమ, జలపాతాలు, పచ్చని తీరప్రాంతాల్లోని విజువల్స్‌ను చూపిస్తూ కట్టి పడేశారు. ఈ పాటలో ప్రాచి తెహ్లాన్ ఎంతో అందంగా కనిపించారు. నిఖిల్ లుక్స్, డ్యాన్స్, స్క్రీన్ ప్రజెన్స్‌తో పాటకు మరింత స్పెషల్ అట్రాక్షన్ తీసుకు వచ్చినట్టు అయింది. 'తేనెల వానలా' పాటను జీ మ్యూజిక్ నిర్మించింది. ఆ సంస్థ యూట్యూబ్ ఛానెల్‌లోనే ఈ పాట ప్రసారం అవుతోంది. వీహ అద్భుతమైన గానం, హృదయాన్ని హత్తుకునేలా చరణ్ అర్జున్ ఇచ్చి బాణీ, సాహిత్యం ఈ పాటను అందరికీ మరింత చేరువ చేసింది. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది.

# టాక్ ఆఫ్ ది టౌన్‌గా సూర్య కరుప్పు పోస్ట్ థియాట్రికల్ రైట్స్



కోలీవుడ్ స్టార్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి కరుప్పు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఊరమాస్ బీట్‌తో సాగుతున్న కరుప్పు ఫస్ట్ సింగిల్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. ఈ చిత్రాన్ని 2023 జనవరి 23న విడుదల చేయాలని ఫిక్స్ చేసినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తాజాగా ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. కరుప్పు పోస్ట్ థియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. శాటిలైట్ రైట్స్‌ను జీ తమిళ్ ఛానల్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసిందని ఇన్‌సైడ్ టాక్. దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. మొత్తానికి ఇంకా విడుదల తేదీ ఫైనల్ కాకముందే పోస్ట్ థియాట్రికల్ రైట్స్ విషయంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా కాలం తర్వాత సూర్య, త్రిష కాంబోలో వస్తున్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్‌పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ ఆర్ ప్రకాశ్ బాబు, ఎస్‌ఆర్ బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి అభ్యాంకర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# లైగర్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందా ఏంటీ..? విజయ్ దేవరకొండ, మమ్మీ యాక్టర్ కాంబోపై అభిమానులు



లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ తెచ్చుకోవడంతో విజయ్ దేవర కొండ అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారని తెలిసిందే. అయితే ఆ తర్వాత స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన కింగ్‌డమ్ మూవీ కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. దీంతో విజయ్ దేవరకొండ ఇక తన ఆశలన్నీ రాహుల్ సంకీర్త్యన్ డైరెక్షన్‌లో నటిస్తోన్న విడి14పైనే పెట్టుకున్నాడు. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రంలో ది మమ్మీ, ది మమ్మీ రిటర్న్స్ లాంటి సినిమాల్లో ఐకానిక్ రోల్స్‌తో ఆకట్టుకున్న సౌతాఫ్రికన్ నటుడు అర్నాల్డ్ వొస్లో కీలక పాత్రలో కనిపించబోతున్నాడని ఇప్పటికే వార్తలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే విజయ్ దేవరకొండ- అర్నాల్డ్ వొస్లో కాంబినేషన్‌పై నెట్టింట మిక్స్‌డ్ రియాక్షన్స్ వస్తున్నాయి. కొంతమంది అభిమానులు ఈ విషయంపై అసంతృప్తితో ఉన్నారన్న టాక్ జోరుగా నడుస్తోంది. ఇంతకీ దీనిక్కారణమేంటనే కదా మీ డౌటు. గతంలో లైగర్ సినిమాలో బాక్సింగ్ లెజెండ్, యాక్టర్ మైక్ టైసన్‌ను తీసుకోగా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. ఇప్పుడిక మరో పాపులర్ యాక్టర్ అర్నాల్డ్ వోస్లోను విడి14లో తీసుకుంటుండటంతో మళ్లీ లైగర్ సెంటిమెంటే రిపీట్ అవుతుందా..? ఏంటీ అని ఆందోళనలో ఉన్నారు ఫ్యాన్స్. ఇప్పటికే వరుస ఫ్లాపులను ఖాతాలో వేసుకున్న విజయ్ దేవరకొండకు మరి రాహుల్ సంకీర్త్యన్ తీసుకున్న నిర్ణయం ఎంతవరకు కలిసొస్తుందనేది చూడాలి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ రిలీజ్ చేసిన ప్రీ లుక్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# సైక్ సిద్ధార్థ.. బ్రేకప్ సాంగ్ రిలీజ్



టాలీవుడ్ నటుడు, నందు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ సైక్ సిద్ధార్థ పేరుకు తగ్గట్లే సినిమాలో బూతులకు కొదవే లేదు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ యామిని భాస్కర్ హీరోయిన్. ఇటీవల రిలీజైన టీజర్ మొత్తం బూతులతోనే నిండిపోయింది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. బ్లూ ఎల్లో కలిపితే రెడ్ అవుతాది అంటూ సాగే ఈ పాట వెరైటీగా ఆకట్టుకుంటోంది. సిగరెట్స్ లంగ్స్‌కు అస్సలు మంచిది కాదు.. అయినా అందరూ ఇంటర్వెల్‌లో కాలుస్తారు. ఆల్కహాల్.. లివర్‌కు అస్సలు మంచిది కాదు. అయినా అందరూ బేబీ సినిమా చూసొచ్చి తాగుతారు. అట్లనే లవ్.. హార్ట్‌కు అస్సలు మంచిది కాదు. అయితే మీరందరు లవ్ చేసిర్రని తెలుసు.. నేను కూడా అట్లనే చేశిన.. కానీ, ఆమె నన్ను వదిలేసి వెళ్లిపోయిందిరా అంటూ ఏడుపందుకున్నాడు నందు. ఆ తర్వాత అసలు పాట మొదలైంది.

కలర్స్ సాంగ్

'బ్లూ, ఎల్లో కలిసినాయంటే గ్రీన్ ఒస్తాది.. రెడ్, ఎల్లో కలిసినాయంటే ఆరెంజ్ ఒస్తాది.. బ్లాక్.. నలుపాయే జిందగీ నువ్వెళ్లిపోతే చెలి' అంటూ పాట సాగింది. స్మరణ్ సాయి సంగీతం అందించిన ఈ పాటను జెస్సీ గిఫ్ట్ ఆలపించాడు. పాట వెరైటీగా భలే ఉందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,